
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మేడ్చల్
మంగళవారం 1 ఆగస్టు 2017 | 20



కులం వేరైనా నేపథ్యం ఒక్కటే.. అరక దున్ని వ్యవసాయం చేశా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వి.రెడ్డి

కులం వేరైనా నేపథ్యం ఒక్కటేనని, చిన్ననాటి నుంచి కాయకష్టం చేసి, అరక దున్ని, పొలంలో వ్యవసాయం చేసిన వ్యక్తినని, నాకు పేద ప్రజల కష్టాలు తెలుసునని కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ కేఎంజీ గార్డెన్స్‌లో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, కలెక్టర్ ఎంవీ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జస్టిస్ పున్నయ్య రూపొందించిన నివేదిక ప్రకారం ప్రతినెలాఖరులో జిల్లాలో ప్రతి చోట సివిల్‌రైట్స్ డేను నిర్వహించాలని సూచించారు. 20

ఇప్పట్లో లేనట్టే..

గులాబీ నేతల్లో గుబులు



నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం మౌనం

ఈ సారికి అవకాశాలు తూచ్..

పార్టీ నాయకత్వ సంకేతాలతో నేతల్లో నిరాశ

సిట్టింగ్‌లందరికీ టిక్కెట్ దక్కేనా?.. ఆందోళనలో ఫిరాయింపుదారులు

ప్రతి నియోజకవర్గంలోనూ టిక్కెట్ కోసం పోటాపోటీ

పనితీరు ఆధారంగా టిక్కెట్ ఇచ్చే యోచనలో పార్టీ

నియోజకవర్గాల పునర్విభజనపై గంపెడాశలు పెట్టుకున్న గులాబీ నేతలకు ఇప్పుడు టెన్షన్ పట్టుకుంది. ఈసారికి నియోజకవర్గాల పునర్విభజన లేనట్లేనని సీఎం నుంచి సంకేతాలు అందడంతో నేతల్లో అలజడి మొదలైంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉమ్మడి జిల్లాలో రాజకీయ పరిస్థితుల మారిపో యాయి. అధికార టీఆర్ఎస్ పార్టీ వేగంగా పావులు కదిపి ప్రతిపక్షాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది. దీంతో భారీగా టీఆర్ఎస్‌లోకి వలసలు జరిగాయి. వాస్తవానికి వీరంతా కూడా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ భరోసాతోనే టీఆర్ఎస్‌లో చేరారు. కానీ నియోజక వర్గాలపెంపుపై కేంద్రం స్వరం మార్చడంతో పార్టీ నేతల్లో గుబులు మొదలైంది.

8 లో

వేలిముద్రలతో 'రేషన్'

- చౌకధరల దుకాణాల్లో ఎలక్ట్రానిక్ పేమెంట్ సేల్
- జిల్లాలోని షాపుల్లోనూ ఈ-పాస్ మిషన్ల ఏర్పాటు
- లబ్ధిదారుల వేలిముద్రల స్వీకరణ ప్రక్రియ పూర్తి
- ఆగస్టు నుంచి పక్కాగా అమలు
- గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్య
- రేషన్ డీలర్లు అరగంటకోసారి వేలిముద్రలు వేయాల్సిందే

3





20

శామీర్‌పేటలో టీపీసీసీ వర్కింగ్ అధ్యక్షుడు భట్టి, జానారెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

కాంగ్రెస్ నేతలకు ఘన స్వాగతం

వంట.. తంటా..



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుల బతుకులు పొగచూరుతున్నాయి. వంట కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ఇటు గ్యాస్ లేక అటు కట్టెలు దొరకక తంటాలు పడుతున్నారు. కలప వాడడంతో పొగ కమ్ముకుంటోంది. దీంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చాలీచాలని బిల్లులతో నెట్టుకొస్తున్న తమకు గ్యాస్ సరఫరా చేసి సమస్యలు పరిష్కరించాలని మహిళలు కోరుతున్నారు.

7

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

రైతు సమగ్ర సర్వే పూర్తి

- జిల్లాలో మొత్తం 15,860 మంది రైతులు
- భూమితో పాటు పంటల సాగు వివరాల నమోదు
- వ్యవసాయ శాఖ ఏడీ శోభారాణి

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)



రైతులపై పక్కా సమాచారం సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసా య శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి రైతు సమగ్ర సర్వే చేపట్టారు. మేడ్చల్-మల్కాజ్‌గిరిలో సర్వే పూర్తయింది. జిల్లాలో చేపట్టి సర్వేపై వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కె.శోభారాణి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలో చేపట్టిన రైతు సమగ్ర సర్వే దాదాపుగా పూర్తయింది. పూర్తిస్థాయి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధం చేస్తున్నాం. జిల్లాలోని పలు మండలాల్లో ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు చెందిన వారు భూములను కొనుగోలు చేశారు. వారికి సంబంధించిన సమాచారం గ్రామస్థుల వద్ద కూడా లేదు. కొంతమంది ఆలస్యంగా పట్టాదారు పాసుపుస్తకాలను, ఆధార్‌కార్డులను అందజేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులకు వచ్చినటువంటి వాటిని వెంటనే నివేదికలో పొందుపరుస్తున్నాం. ఇంకా ఎవరైనా నమోదు చేసుకోని పక్షంలో వెంటనే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలి. మేడ్చల్- మల్కాజ్‌జిల్లాలో గ్రామీణ,పట్టణ ప్రాంతాలతో కలిసి ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తిచేశాం. జిల్లాలో 14రెవెన్యూ మండలాలు ఉన్నాయి. 77 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 6మండలాల్లోని పలు గ్రామాల్లోని రైతులు మాత్రమే వ్యవసాయ పనులు చేపడుతున్నారు. జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట్, కీసర,ఘట్‌కేసర్ గ్రామీణ మండలాలు కాగా,దుండిగల్ గండిమైసమ్మ, కుత్బుల్లాపూర్ సెబీ అర్బన్ మండలాలు. మిగతా 8మండలాలు పూర్తిగా పట్టణ ప్రాంతంలో ఉన్నాయి. జిల్లాలో మొత్తం 37,821ఎకరాల వ్యవసాయ భూమి పంటల సాగుకు అనుకూలంగా ఉంది. సమగ్ర రైతు సర్వే ప్రకారం జిల్లాలో వ్యవసాయ భూముల ఉన్న రైతు కుటుంబాలు 15,860మంది ఉన్నారు. సాగుకు ఉపయోగకరంగా 19,546 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉంది.

గ్రామీణప్రాంతాల్లో వరి, మొక్కజొన్న, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగు చేస్తుండగా, శివారు మండలాల్లో పలు రకాల కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 10వేల హెక్టార్లలో, రబీ సీజన్‌లో 5వేల హెక్టార్లలో పలు రకాల పంటలను సాగుచేస్తారు. 50శాతం వరి పంటపైనే ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు గ్రామాల్లో రైతుల వారీగా సాగు వివరాలను సేకరించాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇతర పథకాల అమలుకు ఈ సర్వే ఎంతో మేలు చేకూరుస్తుంది.

పదవీ విరమణ

వయసు పెంపు లేనట్లే..

- ప్రతిపాదనను పక్కన పెట్టిన ప్రభుత్వం
- ప్రభుత్వ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు





వికారాబాద్ ఫీచర్స్: ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును మరో రెండేళ్ల పాటు పొడిగించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పక్కన పెట్టింది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 ఏళ్లుగా ఉంది. అయితే దానిని 60 ఏళ్లకు పెంచాలంటూ ఉద్యోగ సంఘాల నుండి వినతులు వెల్లువెత్తడంతో ప్రభుత్వం మొదట్లో ఈ ప్రతిపాదనను స్వీకరించింది. దీనిపై ఆర్థిక శాఖ 6 నెలల క్రిందటే ప్రతిపాదిత ఫైలును ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరవేసింది. అయితే ఈ ప్రతిపాదనపై నిరుద్యోగుల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రిటైర్మెంట్ వయసును పెంచేది లేదని తేల్చి చెప్పారు. దానికి కొనసాగింపుగా ఆర్థిక శాఖ పంపిన ఫైలును ముఖ్యమంత్రి కార్యాలయం వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలలో గందరగోళం నెలకొనడం, డీఎస్సీ లాంటి కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఆలస్యం అవుతుండడం, కోర్టు కేసులతో కొన్నింటిని రద్దు చేయాల్సిన పరిస్థితి తలెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం రిటైర్మెంట్ వయసు పెంపు మంచిది కాదని భావిస్తోంది. ఇది నిరుద్యోగుల ఆందోళనను మరింత పెంచినట్లవుతుందని భావించింది. పదవీ విరమణ వయసును యధాతథంగా ఉంచాలన్న సర్కారు నిర్ణయంపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులు రిటైర్మెంట్ వయసును పెంచితే బాగుండేదని కొందరు, పెంచకపోయినా నష్టమేమీ లేదని మరి కొందరు అభిప్రాయ పడుతుండగా నిరుద్యోగులు మాత్రం రిటైర్మెంట్ వయసును యథాతథంగా ఉంచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.


ప్రభుత్వ నిర్ణయం స్వాగతించదగిందే..



పదవీ విరమణ వయసును యథాతథంగా ఉంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం. ఇప్పటికే ఉద్యోగాలు లేక చాలా మంది నిరుద్యోగులు అష్ట, కష్టాలు పడుతున్నారు. వేసిన నోటిఫికేషన్లు రద్దు కావడం, కొత్తగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో నిరుద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఈ పరిస్థితుల్లో పదవీ విరమణ వయసును పెంచితే నిరుద్యోగులకు మరింత నష్టం జరుగుతుంది.

- మల్లేశం, పీరంపల్లి, కుల్కచర్ల మండలం

పరిమితి పెంచితే బాగుండేది



ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచుతారంటూ ఉద్యోగులు గత మూడేళ్లుగా ఆశలు పెంచుకున్నారు. అదే జరిగితే లక్షలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరుతుంది. అయితే తాజాగా ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. నిరుద్యోగులకు నష్టం రాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని ఉండవచ్చు. కాబట్టి ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- వీరేశం, ఉపాధ్యాయుడు, రాస్నం ఉన్నత పాఠశాల

ఉద్యోగులకు నష్టమేం లేదు



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును యధాతథంగా ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల ఉద్యోగులకు వచ్చే నష్టం లేదు. నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉంటుంది. 58 ఏళ్లకు రిటైర్మెంట్ కావడమేనది చాలా ఏళ్లుగా కొనసాగుతున్న ప్రక్రియ. దాన్ని ఇప్పటికిప్పుడు మార్చాల్సిన అవసరమేం లేదు.

- తపస్ కుల్కచర్ల మండల అధ్యక్షుడు రమేష్ కుమార్

భక్తి

ప్రదక్షిణల పరమార్థం ఏమిటి.?

- తిలకం పెట్టుకోకపోతే ఏమవుతుంది...?

కొడంగల్‌రూరల్: ఆలయాలకు వెళ్ళినపుడు కొంత మంది భక్తులు అదే పనిగా ప్రదక్షిణలు చేస్తుంటారు. ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే దానిపై చాలా మంది భక్తులకు అవగాహన ఉండదు. నియమిత లెక్క ప్రకారం శివాలయంలో కొలువైన శివుడి చుట్టూ ఐదు పర్యాయాలు, వైష్ణవాలయంలో కొలువై ఉన్న వేంకటేశ్వరస్వామి చుట్టూ రెండు పర్యాయాలు ప్రదక్షిణ చేస్తే చాలు. ఇంత కంటే ఎక్కువ సార్లు ప్రదక్షిణలు చేయడం అంటే... వారి కోరికలు నెరవేరడానికి చేస్తున్నట్లు. కొడంగల్ పట్టణంలో రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి చుట్టు మొదట్లో కొందరు 11 సార్లు ప్రదక్షిణలు చేస్తారు. తమకు వీసా, ఉద్యోగం వస్తే 108 సార్లు ప్రదక్షిణలు చేస్తామని మొక్కుకుంటారు. అలానే మరికొన్ని కోరికలు పెట్టుకుని అవి నెరవేరితే వారి వారి శక్తి మేరకు ఇన్ని వందల సార్లు ప్రదక్షిణలు చేస్తామని మొక్కుకుంటారు. కొంతమంది నుదుటన భారీగా నామాలు పెట్టుకుంటారు. కొంత మంది కనిపించని విధంగా పెట్టుకుంటారు. కొందరూ మధ్యస్తంగా పెట్టుకుంటారు. నామాలకూ నియమం ఉంది. అయితే కొందరు దీన్ని కొట్టిపారేస్తున్నారు.




శ్రీవేంకటేశ్వర స్వామి, మూలవిరాట్

ఉద్యోగపర్వం

ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు అచ్చన మల్లేశ్



యాచారం: ఉపాధ్యాయులకు సీనియార్టీ ప్రాతిపదికన అర్హతల నుగమనంలో పెట్టుకొని ఉపాధ్యాయులను జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలి. 223 జీవోను రద్దు చేయాలి. ప్రతి పల్లెల్లో విధిగా కేజీ నుంచి ఆంగ్లబోధన కొనసాగిస్తేనే ప్రభుత్వ బడులకు మనుగడ ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం గమనంలో పెట్టుకోవాలి. తక్షణమే ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. రెండు లేదా మూడు గ్రామాలకో గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకోవాలి. జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విధిగా పీడీని నియమించి ఆటల్లో బాలబాలికలకు తర్ఫీదునివ్వాలి. ఈ ఏడాది చివరివరకైనా డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి పాఠశాలకు ప్రత్యేకంగా క్లర్క్‌ను నియమించడంతో పాటు కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలి. ప్రతి పాఠశాలకు విధిగా నైట్‌వాచ్‌మెన్‌ను నిమించాలి. ప్రతి పాఠశాలకు శుద్ధమైన వాటర్ ఫిల్టర్‌లను అందించాలి. జెడ్పీ ఉన్నత పాఠశాలల మెయింటెన్స్ గ్రాంటును 35 వేల రూపాయల దాక పెంచాలి.

వేలిముద్రలతో 'రేషన్'

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి): రేషన్‌షాపుల్లో లబ్ధిదారుల వేలి ముద్రల ఆధారంగా సరుకులను పంపిణీ చేయనున్నారు. రేషన్ సరుకులు పక్కదారి పడుతుండటంతో ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా పౌరసరఫరాల శాఖలో పలు సంస్కరణలు తీసుకొచ్చింది. బినామీ రేషన్‌డీలర్ల ఏరివేత, సప్లయ్‌చైన్ సిస్టం, గోదాముల్లో సీసీ కెమెరాలు, రేషన్‌షాపుల్లోనూ ఎలక్ట్రానిక్ పేమెంట్‌సేల్ (ఇ-పాస్) మిషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని రేషన్‌షాపులకు ఇ-పాస్ మిషన్లను అందజేసింది. వీటి వినియోగంపై డీలర్లకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ఈ విధానాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అమలు చేశారు. మహేశ్వరం మండలంలో ప్రయోగాత్మకంగా (పైలెట్ ప్రాజెక్టు)గా అమలు చేశారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్(జీహెచ్‌ఎంసీ) పరిధిలోని అన్ని షాపుల్లోనూ ఇ-పాస్ మిషన్ల ఏర్పాటు చేశారు. దశలగా వారీగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేలిముద్రల ఆధారంగా రేషన్ సరకులు పంపిణీ చేయాలని గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత సర్కారు కూడా నిర్ణయం తీసుకున్నాయి. ఈ విధానం అమలు చేయడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్‌షాపుల్లో మిగులు నిల్వలు ఒక్కో నెలలో కోట్ల రూపాయల విలువల గల బియ్యం, ఇతర సరుకులు మిగిలిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని రేషన్‌షాపుల్లోనూ ఈ విధానాన్ని కొనసాగించాలని నిర్ణయించింది. జిల్లాలో మొత్తం 636రేషన్ దుకాణాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 4.81లక్షల ఆహారభద్రత కార్డులు ఉన్నాయి. ప్రతినెలా లబ్ధిదారులకు దాదాపు 10వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. జిల్లాలోని 532 రేషన్‌షాపుల్లో ఇప్పటికే ఈ విధానం అమల్లో ఉంది. ఈ రేషన్‌షాపులన్నీ కూడీ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)పరిధిలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని కీసర, మేడ్చల్, ఘట్‌కేసర్, శామీర్‌పేట్ మండలాల్లోని షాపుల్లోనూ ఇపాస్ మిషన్లు పెట్టాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో ఇపాస్ సౌకర్యం లేని 104షాపులకు పంపిణీ చేసింది. లబ్ధిదారుల నుంచి వేలి ముద్రల స్వీకరణ ప్రక్రియ పూర్తయింది. ఆగస్టు నుంచి అన్ని షాపుల్లోనూ వేలిముద్రల ఆధారంగానే రేషన్‌సరుకులు పంపిణీ కానున్నాయి. ఈ మేరకు లబ్ధిదారుల వేలిముంద్రలను స్వీకరించారు. రేషన్‌డీలర్లు ఎప్పటికప్పుడు వేలిముద్రలను వేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ఇ-పాస్ మిషన్ పనిచేయదు.

సిగ్నల్ సమస్యతో తప్పని తిప్పలు

రేషన్ సరుకులను లబ్ధిదారులకు పారదర్శకంగా అమలు చేసేందుకు అన్ని రేషన్‌షాపుల్లోనూ ఇ-పాస్ మిషన్లను ఏర్పాటు చేసింది. అయితే పట్టణ ప్రాంతాల్లో ఈ విధానం విజయవంతమైంది. గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్స్ అందకపోవడంతో పాటు సర్వర్ బిజీగా ఉండి, లబ్ధిదారులకు సరుకుల పంపిణీ చేయడం ఆలస్యంగా జరుగుతుంది. సమస్యలను పరిష్కరించి సకాలంలో సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అక్రమాలకు చెక్

రేషన్‌సరుకుల అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రభుత్వం కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. అయితే కొంతమంది వినియోగదారులు రేషన్ డీలర్ల వద్ద బియ్యం, ఇతర వస్తువులు తీసుకోవడంలేదు. దీంతో మిగిలిన సరుకులను కార్డుదారులకు ఇవ్వకుండానే ఇచ్చినట్టుగా నమోదు చేసి, దుర్వినియోగం చేస్తున్నారని జిల్లా యంత్రాగానికి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో రేషన్‌షాపుల నుంచి బియ్యం కొనుగోలు చేసి, వాటిని రీసైక్లింగ్ చేసి సన్న బియ్యంగా మారుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో నిత్యావసర సరుకులను పక్కాగా లబ్ధిదారులకు అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇకనుంచి ప్రతి రేషన్ షాపుల పరిధిలో బయోమెట్రిక్ మిషన్‌ను చేస్తుండటంతో తీసుకోని సరుకులు మిగిలిపోనున్నాయి.

రేషన్ రవాణాపై నిఘా

రేషన్‌సరుకుల అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. ఆహార భద్రత కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడుతుండటంతో బియ్యం రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. గొలుసు కట్టు విధానం (సప్లై చైన్ సిస్టం) పకడ్బందీగా అమలు చేసేందుకు పౌరసరఫరా శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గోదాముల నుంచి నిత్యావసర సరుకులు రేషన్ బయలుదేరినప్పటి నుంచి చౌక దుకాణాలకు వెళ్లేంత వరకు నిఘా ఏర్పాటు చేశారు. ప్రజా పంపిణీ సరుకులను రెండు దశల్లో (స్టేజ్) సరఫరా చేస్తారు. మొదటిస్టేజ్‌లో భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ), చెక్కర మిల్లుల నుంచి మండల లెవల్ స్టాక్ పాయింట్లకు తరలించడం. రెండో స్టేజ్‌లో మండల గోదాముల నుంచి చౌకధర దుకాణాలకు(డీలర్‌షాపులు) సరఫరా అవుతున్నాయి. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసే వాహనాలకు జిల్లా యంత్రాంగం జీపీఎస్ (గ్లోబల్‌పొజిషనింగ్ సిస్టం)పరికరాలను అమర్చింది.

'మహిళలు ఆర్థికంగా ఎదగాలి'



మంజూరీ పత్రాలను అందజేస్తున్న అధికారులు

కీసర రూరల్: మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని ఎస్‌బీఐ ఏజీఎం హైదరాబాద్ డీజీఎం బీవీఎస్‌టీ. భాస్కర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని కీసర ఎస్‌బీఐ శాఖా కార్యాలయంలో 22 స్వయం సహాయక గ్రూపులకు రూ.1.5 లక్షల నుంచి రూ.5లక్షల వరకు, దాదాపు కోటి రూపాయల మంజూరు పత్రాలను ఏజీఎం ఆర్‌బీవోౕ3 నాచారం పి.శేషుబాబుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు వివిధ వృత్తుల్లో నైపుణ్యం పొంది, మెలకువలు నేర్చుకుని స్వయం ఉపాధి యూనిట్‌లను స్థాపించి అభివృద్ధి చెందాలని సూచించారు. గ్రూపుల్లోని మహిళలు తీసుకున్న రుణాలను కేవలం ఉపాధి పొందేందుకు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్‌కృష్ణ, ఫీల్డ్‌ఆఫీసర్ హేమలత, బ్యాంక్ సిబ్బంది, కీసర మండలంలోని వివిధ గ్రామాల పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేను విమర్శించడం మానుకోవాలి'


సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నేతలు

మేడ్చల్ రూరల్: టీడీపీ నాయకుడు తోటకూర జంగయ్యయాదవ్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని విమర్శించడం మానుకోవాలని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బాస్కర్‌యాదవ్, పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు నారెడ్డి రవిందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శేఖర్‌గౌడ్, నేతలు మల్లిఖార్జునస్వామి, ఇంద్రారెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, ఎం.మోహన్‌రెడ్డి, వెంకటేష్, శైలేందర్, పి.సుధాకర్‌రెడ్డి, మోనార్క్ హెచ్చరించారు. సోమవారం మేడ్చల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేడ్చల్ నగరపంచాయతీ ఎన్నికల వివాదం కోర్టులో పరిధిలో ఉందని కోర్టు పరిధిలో ఉన్న విషయాల్లో ఎమ్మెల్యే ఎలా కలుగజేసుకుంటారనే విషయం కూడా జంగయ్యయాదవ్‌కు తెలియకపోవడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. అవగాహన లేకుండా ఇష్టానుసారంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. భూదందాలకు, భూకబ్జాలకు పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతున్నది టీడీపీ వారేనన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ఎంతో గౌరవం ఇస్తారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం మానేయాలన్నారు.

ఇంటింటి సర్వేకు సహకరించాలి: జేసీ

కీసర రూరల్: రైతుల భూ వివరాలను తెలుసుకునేందుకు వీలుగా ఆగస్టు 1 నుంచి వీఆర్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పేర్లు, అనుభవదారు పేరు, విస్తీర్ణం విషయంలో తప్పులు ఉన్నట్లయితే రైతులు సరిచేసుకునేందుకు వీలుగా ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతువారిగా రికార్డులను సవరించి వెబ్‌ల్యాండ్‌లో అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు. ఇతర గ్రామాల్లో నివాసముండే రైతులు ఈ సర్వే సందర్భంగా వారి భూ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఇంటింటి సర్వేకు వచ్చే వీఆర్‌వోలకు రైతులు సహకరించి తమ భూముల వివరాలతో పాటు పేర్లు తప్పులు ఉన్న సరిచేసుకోవాలని ఆ ప్రకటనలో ద్వారా సూచించారు.

ఎస్సీ రుణాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

కీసర రూరల్: జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ యువత రాయితీ యూనిట్లకు దరఖాస్తు చేసుకునే గడువు ఆగస్టు 15 వరకు పొడిగించి నట్లు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ శాఖ అధికారి యూసుఫ్‌అలీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆయా మండలాల్లోని ఎంపీడీవోలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి: కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన అధికారులు

కీసర రూరల్: హరితహారాన్ని వేగవంతం చేసి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హరితహారంపై ఎంపీడీఓలు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జిల్లాకు కేవలం 40లక్షల మొక్కల లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ, హరితహారంలో మేడ్చల్ జిల్లా అనుకున్నంత స్థాయిలో మొక్కలు నాటలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని పలు మండలాల ఎంపీడీవోల పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరితహారంపై నిత్యం సీఎంతో పాటు ప్రభుత్వ కార్యదర్శి ఇతర ఉన్నత అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ మండలాల వారిగా నాటిన మొక్కల శాతాన్ని సమీక్షించారు.

నిర్దేశించిన లక్ష్యానికి తక్కువ శాతం నాటడంపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నందున కళాశాలల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని డీఈవో, డీఐఈవోలకు సూచించారు. పరిశ్రమల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అటవీశాఖ, ఎక్సైజ్‌శాఖలు విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. హరితహారాన్ని ప్రజల కార్యక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మొక్కల సంరక్షణకు తీసుకునే చర్యల్లో భాగంగా హరితసేనలను ఏర్పాటు చేసి వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. జియోట్యాగింగ్, సైట్ రిజిస్ట్రేషన్‌లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కీసర టెక్నికల్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలని డీఆర్‌డీవోను ఆదేశించారు.

టీఏలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణలు సమర్పించాలని డీఆర్‌డీవోకు సూచించారు. వివిధ శాఖల అధికారులు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకుని సైట్ రిజిస్ట్రేషన్, జియో ట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో కృష్ణ, డీపీవో సురేష్‌మోహన్, డీఆర్‌డీవో కౌటిల్య, డీఈవో ఉషారాణి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు, డీవోపీఆర్‌డీలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

'ఓటర్ల జాబితా
సవరణలు చేపట్టాలి'

కీసర రూరల్: ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా సవరణలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వీ.రెడ్డి మున్సిపల్ కమిషనర్‌లకు సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఓటర్ల జాబితా సవరణలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్‌ల వారిగా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ట్యాబ్‌ల ద్వారా సవరణలతో పాటు కొత్త ఓటర్ల నమోదు చేపట్టాలని అన్నారు. నియోజకవర్గాల వారిగా ఓటర్ల జాబితా సవరణలు చేపట్టి ఒక కుటుంబం వారు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా సవరణలు చేపట్టాలని సూచించారు. ఈ విధంగా లేకపోవడం వలన పోలింగ్ శాతం తక్కువవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకునే వారు ఫారం-6తో పాటు నివాస, వయస్సు ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని, బీఎల్‌ఏలను నియమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీర్వో సురేందర్‌రావు, ఉప్పల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌లు పాల్గొన్నారు.



ఎంబీసీ చైర్మన్ తూడూరి శ్రీనివాస్‌ను సోమవారం తెలంగాణ యువజన రజక సంఘం సభ్యులు కలసి అభినందనలు తెలియజేశారు. అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. కులవృత్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘసభ్యులు కిరణ్‌కుమార్, రమేష్, కోండన్న, ధశరథ్, గిరి, రాజు తదితరులు పాల్గోన్నారు. - (మౌలాలి)

మధురానగర్ పార్కు.. నిర్లక్ష్యపు మార్కు

● డంపింగ్‌కేంద్రంగా మారిన వైనం

● పట్టించుకోని అధికారులు

నేరేడ్‌మెట్ : నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లోని పార్కు అభివృద్ధికి నోచుకోక పోవడం శోచనీయం. ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కు అక్రమ లారీల పార్కింగ్, చెత్తాచెదారంతో, పనికిరాని వస్తువుల డంపింగ్‌గా మారిన పట్టించుకొనే నాథుడే కరువవ్వడం దారణమని స్థానికులు మండి పడుతున్నారు. కాలనీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని స్థానికులు కోరిక మేరకు మల్కాజిగిరి మండల రెవెన్యూ వారు 2007వ సంవత్సరంలో ఒక ఎకరా 16 కుంటలు స్థలాన్ని పార్కుకు కేటాయిస్తూ స్థానిక మునిసిపాలిటీకి బదలాయించింది. వెంటనే పార్కును అభివృద్ధి చేద్దామని ముందుగా చుట్టూ ప్రహరీ నిర్మాణానికి పూనుకొనగా ఇద్దరు వ్యక్తులు అడ్డంకి కార్యకలాపాల వలన ఆ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. అప్పటి నుండి కాలనీ సంక్షేమ సంఘంవారు, అధికారులు త్వరగా స్పందించి ప్రహరీ నిర్మాణానికి అడ్డుగా ఉన్న సమస్యలను తొలిగించాలని అనేక మార్లు కోరినా నేటికి ఫలితం శూన్యం. దీనితో పార్కులోని కొన్ని ప్రాంతాలలో చెత్త చెదారం పేరుకుపోతుంది. దీనిని ఆసారగా తీసుకొన్న కొందరు అక్రమలారీల పార్కింగ్‌గా మార్చారు. సమయం సందర్భం లేకుండా పగలు రాత్రి సమయాలలో లారీలను పార్కింగ్ చేసి ఉంచుతుండడంతో సేద తీరడానికి వచ్చేవారు ఆటలు ఆడుకోవడానికి వచ్చే పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ లారీలకు సంబందించిన వారు వారి అవసరాలకు అనుగుణంగా పార్కును వాడుకుంటున్నా పట్టించుకొనేవారు లేరని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అసలే పిల్లలు ఆడుకొనే పరికారాలు అరకొరగా ఉంటే ఆ పరికారాల దగ్గర సైతం డిసిఎం లారీలను పార్కింగ్ చేస్తుండంతో ఆటలు ఆడుకొనే పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని నివాసులు వాపోతున్నారు. కాసేపు వాకింగ్ చేసి సేద తీరాలనే ఉద్దేశ్యంతో వచ్చే పెద్దలకు లారీల పార్కింగ్‌తోపాటు పార్కులో పేరుకుపోతున్నా చెత్తా చెదారం కారణంగా తీవ్ర అసౌకార్యానికి గురతున్నారు. చెత్తాచెదారాన్ని శుభ్రం చేయాల్సిన స్థానిక మునిసిపల్ పారిశుద్ద్యంవారు పార్కులో ప్రవేశం దగ్గర కొంత ప్రాంతాన్ని ఓపెన్ చెత్త పాయింట్‌గా మార్చి వారి పని సక్రమంగా చేయకపోవడంతో చెత్త దుర్వాసనతో నివాసలు, పార్కుకు వచ్చేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పార్కులో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలలో పేరుకుపోతున్న చెత్తాచెదారంను సకాలంలో పారిశుద్ద్యం వారు శుభ్రం చేయక పోవడంతో స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అగ్నికి ఆజ్యం పోసినట్లు టిఆర్ఎస్ పార్టీ కటౌట్లను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించే కాంట్రాక్టార్ కటౌట్ల డంపింగ్‌గా మార్చుకొని ఉపయోగించుకొంటున్నాడు. ఇది చూసిన కొందరు స్వార్ధ పరులు చెత్త వేసేదానిగా ఉపయోగించుకోవలనే ఉద్దేశంతో వారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో చెత్తను పారవేస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. మధురానగర్‌తోపాటు చుట్టు పక్కల కాలనీలకు దిక్కుగా ఉన్న ఈ పార్కును స్థానిక మునిసిపల్ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి అభివృద్ధి చేయడంలేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. అనేక సమస్యలతో అభివృద్ధికి నోచుకోని మధురానగర్ పార్కును వెంటనే అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు సంబందిత అధికారులను కోరుతున్నారు.



అధ్వానంగా పార్కు

'క్షేత్రస్థాయినుంచి బీజేపీ బలోపేతానికి కృషి'



మాట్లాడుతున్న మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు యమునాపాఠక్

నేరేడ్‌మెట్ : బీజేపిని పటిష్ట పరచడానికి అందరం సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు యమునాపాఠక్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో యమునాపాఠక్ ఆద్వర్యంలో నిర్వహించిన పోలింగ్ బూత్‌ల స్థాయి సమావేశంలో శక్తి కేంద్రంలోని బూత్ స్థాయి కమిటీలను ఆమె నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 37, 38, 39 మూడు పోలింగ్ బూత్‌లను కలిపి ఒక శక్తి కేంద్రంగా ఏర్పాటు చేసిన పార్టీ దానికి నన్ను భాద్యరాలుగా నియమించిన బీజేపి పార్టీ నమ్మకాన్ని నిలబెడతానన్నారు. ఇందులో బాగంగానే 37వ బూత్‌కు అధ్యక్షుడిగా కాంతారావు, ప్రధాన కార్యదర్శిగా హోష్, 38వ బూత్‌కు అధ్యక్షునిగా అఖిల్, ప్రధాన కార్యదర్శిగా శివ, 39వ బూత్‌కు అద్యక్షునిగా శశికాంత్, ప్రధాన కార్యదర్శిగా భానుప్రకాష్‌లను నియమించానని ఆమె చెప్పారు. వీరితో పాటు ప్రతి బూత్‌కు 10 మంది చొప్పున సభ్యులను నియమించానని వారి పేర్లను ప్రకటించారు. కేంద్ర ప్రవేశ పెట్టిన అన్ని పథకాలను అట్టడుగు స్థాయిలోని అందరికి అందేలా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిసి మోర్చా ఉపాధ్యక్షుడు జి పర్వాతాలు, కార్యవర్గ సభ్యుడు విశాల్ సక్సేనా ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మల్కాజిగిరి: సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా వేణుగోపాల్, ఉపాధ్యక్షునిగా ఎలిశాల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జెనిగ అశోక్, సంయుక్త కార్యదర్శిగా శివకుమార్, సతీష్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గోవిందు, శ్రీను, కోశాధికారిగా రవీందర్‌రెడ్డి లతో పాటు కమిటీ సభ్యులుగా ప్రకాష్, ప్రసన్న, శ్రీనివాస్, అరుణ్, సుబ్బారావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మినీట్యాంక్‌బండ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

'మొక్కల సంరక్షణ అందరి బాధ్యత'



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ ముంతాజ్

మౌలాలి : మొక్కలు నాటడంతో పాటు వాటీ సంరక్షణ భాధ్యతను కుడా స్వీకరించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ ముంతాజ్ ఫాతీమా అమినుద్దిన్ కాలనీవాసులకు సూచించారు. సోమవారం డివిజన్‌లోని గీతానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహరం కార్యక్రమంలో కార్పొరేటర్ కాలనీవాసులతో కలసి కాలనీలో గల పార్కులో మొక్కలను నాటారు. అనంతరం కాలనీలో పెరుకుపోయిన డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కారించాలంటూ కార్పోరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో పెరుగుతున్న జనాబాకు అనుగుణంగా డ్రైనేజీని విస్తరించకపోవంతో రోడ్లపైకి మురుగునీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోయారు అనంతరం కార్పొరేటర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొద్దున బాపూజీ, పాల్గొన్నారు.

నేడు జోనల్‌స్థాయి క్రికెట్ సెలక్షన్స్

మల్కాజిగిరి : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి, అల్వాల్ జోనల్ స్థాయి పాఠశాలల క్రికెట్ సెలక్షన్‌లు అండర్ 14, అండర్ 17 బాలురకు ఆగస్టు 1న సెలక్షన్‌లు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెకరెట్రీ డి. ప్రభాకర్ నేడొక ప్రకటనలో తెలిపారు. అల్వాల్ లోని మహాభోది హైస్కూల్స్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ ఏయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనవచ్చు. ప్రతి పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు స్కూలు బోనఫైడ్, ఆధార్ కార్డుతో ఉదయం 9 గంటల వరకు హాజరు కావాలని స్కూల్ గేమ్స్ జోనల్ స్థాయి ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రభాకర్ కోరారు.

జోరుగా రాఖీ విక్రయాలు



రాఖీలను కొనుగోలు చేస్తున్న మహిళలు

అల్వాల్ : అన్నాచెల్లల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను నిర్వహిస్తారు. రాఖీ పండుగ వచ్చిందంటే ఆడపడుచులు తమ సోదరులకు మీఠాయిలు తినిపంచి రాఖీలు కట్టి ఆశీర్వాదం పోందాలని చూస్తుంటారు. రాఖీ పండుగకు వారం పది రోజుల ముందే ప్రధాన వీధులు, కిరాణం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షాపులలో వివిధ రకాల రాఖీల విక్రయిస్తుంటారు. అల్వాల్‌లోని లోతుకుంట, ఈ సేవా, మచ్చబోల్లారం, టెంపుల్ అల్వాల్, గోల్నాక అల్వాల్, ఓల్డ్ అల్వాల్, ఫాదర్ బాలయ్యనగర్, కానాజీగూడ, తదితర ప్రాంతాలలో వందలాది దుకాణాలు ప్రధాన రహదారికి ఇరువైపులా వెలిశాయి. రాఖీలను కోనుగోలు చేయడానికి మహిళలు ఆ ప్రాంతాలకు పెద్ద ఎత్తున వచ్చి కోనుగోలు చేస్తుంటారు.

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యాపారులు హోల్‌సెల్ అమ్మకాలను సైతం నిర్వహిస్తున్నారు. కలకత్తా, ఢీల్లీ, రాజ్‌కోట్, జైపూర్ తదితర ప్రాంతాలనుండి రాఖీలను కోనుగోలు చేసి స్థానికంగా విక్రయిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి తీసుకువచ్చిన రాఖీలను ప్రత్యేక స్టాల్‌లను ఏర్పాటు చేసి విక్రయిస్తుండడంతో మెదక్, సిద్దిపెట్, కరీంనగర్, మేడ్చల్, మంచిర్యాల తదితర ప్రాంతాల వారు ఇక్కడ కోనుగోలు చేసుకోని తీసుకువెళ్తున్నారు. విదేశాలలో ఉండే సోదరుల కోసం వారి సోదరిలు కోరియర్‌ల ద్వారా ఇప్పటికే పలు రకాలైన రాఖీలను కోనుగోలు చేసి పంపిస్తున్నారు.

● రాఖీలలో ప్రత్యేకమైనవి

రాఖీ పండుగ సందర్భంగా వివిధ రకాలైన ప్రత్యేక రాఖీలను మార్కెట్‌లలో అభ్యమవుతున్నాయి. సింగల్ ఫీస్ రాఖీ, ఫ్యాన్సీ, మెటల్, స్పాంజ్ , చెందన్, వెండి తదితర రాఖీలు కోలకత్తా, పంజాబ్‌ల నుండి దిగుమతి అవుతున్నాయి. చిన్నారుల కోసం కుడా ప్రత్యేక రాఖీలను వ్యాపారులు విక్రయిస్తున్నారు. రూ 1 నుండి మొదలుకుని 1000కిపైగా రాఖీల ధరలు పలుకుతున్నాయి. వారివారి స్థాయిని బట్టీ మహిళలు రాఖీలను కోనుగోలు చేస్తున్నారు.

● సందడిగా మారిన రాఖీ దుకాణాలు..

రాఖీ పండుగ మరికోద్ది రోజుల సమయం ఉండడంతో మహిలు ఉదయం, సాయంత్రం వేళలలో షాపులవద్దకు వచ్చి తమ సొదరులకు న చ్చే విధంగా కోనుగోలు చేస్తున్నారు. దీంతో అల్వాల్‌లోని ప్రధాన రహదారుల వెంబడి ఏర్పాటు చేసిన రాఖీ విక్రయకేంద్రాలు సందడిగా మారాయి.

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

మల్కాజిగిరి : కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి దేశవ్యాప్తంగా ప్రవేశ పెట్టిన నూతన పన్ను విధానం జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) పై ప్రజలు, వ్యాపారస్థులకు ఇంకా ఎన్నో అనుమానాలు నెలకొన్నాయి. ఇప్పటికీ ఈ జిఎస్టీపై ఇటు వ్యాపారుల్లోనూ, అటు ప్రజల్లోనూ పూర్తి స్థాయిలో అవగాహనకు రాలేక అనేక అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో యునైటెడ్ ఫెడరేషన్ ఆప్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి ఆద్వర్యంలో మల్కాజిగిరిలోని తాజ్‌మహల్ హోటల్‌లో జీఎస్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా ప్రభుత్వ ప్రిన్సిపల్ సెకరెట్రీ సోమేష్‌కుమార్ (ఐఏఎస్)తో పాటు తెలంగాణ రాష్ట్ర కమర్షియల్ టాక్స్ రాహూల్ కిరణ్‌లు పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 3 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశంలో వ్యాపారులు, ప్రజలు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

డంపింగ్ యార్డును ఎత్తివేయాలి

● ప్రభుత్వ సీలింగ్ భూమిని సర్వే చేయాలి
● ఘట్‌కేసర్ మండల అఖిల పక్షం డిమాండ్



కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న అఖిల పక్ష నాయకులు

కీసర రూరల్: డంపింగ్‌యార్డును ఎత్తివేయాలని మేడిపల్లి మండలం అఖిలపక్ష ఐక్యకార్యాచరణ కమిటీ ప్రభుత్వాన్ని డిమండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్వతాపూర్ గ్రామం నుండి పెద్దఎత్తున మహిళలు, బాధితులు హాజరయ్యారు. ఆందోళనకారులు కలెక్టరేట్ ముందు బైఠాయించి మాకు న్యాయం కావాలని స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిపల్లి మండలం పర్వతాపూర్ గ్రామం 1, 10, 11 సర్వేనెంబర్‌లోని 36ఎకరాల 32గుంటల ప్రభుత్వ సీలింగ్‌భూమిని సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. అదే స్థలంలో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్‌యార్డును ఎత్తివేయాలన్నారు. డంపింగ్‌యార్డును ఎత్తివేయాలని గత 24 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తూ పలుమార్లు ధర్నాలు, ర్యాలీలు నిర్వహించిన స్పందన లేదని వారు వాపోయారు. సర్వే చేయాలని కలెక్టర్‌కు వినతి చేశామని తెలిపారు. కలెక్టర్ ఆదేశించినా మండల రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు తోటకూర జంగయ్యాయాదవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి, టీడీపీ కీసర, ఘట్‌కేసర్ మండలం పార్టీ అధ్యక్షులు సుకంరి వెంకటేష్, కర్రె రజేష్, కీసర మండల బీజేపీ అధ్యక్షుడు రాజిరెడ్డి, బీజేపీ నాయకుడు తిరుమల్‌రెడ్డి, టీడీపీ నాయకులు అన్నంరాజ్ శ్రీనివాస్, మచ్చాని జంగయ్యాయాదవ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అఖిల పక్షం

'ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తాం'

వికారాబాద్ అర్బన్: ఫిర్యాదుదారులు సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఫిర్యాదులను ఆసల్యం చేయకుండా సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లాలోని పోలీసులకు ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారులు ఎలాంటి భయాందోళనలు చెందకుండా సాఫీగా వచ్చి ఫిర్యాదుల దినోత్సవంలో ఫిర్యాదులు చేసుకొని సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుల దినోత్సవంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు 13 ఫిర్యాదులు అందించారన్నారు. ఐదు సంవత్సరాలుగా ఒక పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీసు కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్‌కు కౌన్సిలింగ్ నిర్వహించి అనువైన పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అన్నపూర్ణ

కల సాకారం

● కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ
● జిల్లాలో 411 మందికి నియామక ఉత్తర్వులు
● సంతోషం వ్యక్తం చేస్తున్న కార్మికులు

వికారాబాద్: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయి. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల కల సాకారమైంది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కార్మికుల నిరీక్షణకు తెరపడింది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 30,903 మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 411 మంది ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను ప్రయోజనం కలిగింది. సబ్ స్టేషన్ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్మికులు, వాచ్‌మెన్లను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీఎస్ఎస్‌డీపీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జానకి రాములు ఉత్తర్వులు జారీ చేయగా, డివిజన్ పరిధిలో డివిజనల్ ఇంజనీర్ దుర్గారావు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి నియామక ఉత్తర్వులు అందజేశారు.

వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్న టీఎస్ఎస్‌పీడీసీఎల్, టీఎస్ ట్రాన్స్‌కో పరిధిలో పనిచేస్తున్న వారిలో 411 మంది ఉద్యోగులను ప్రభుత్వం క్రమద్ధీకరించింది. ఉద్యోగుల విద్యార్హతలు, నైపుణాల ఆధారంగా ఆర్టిసన్ గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3, గ్రేడ్-4 హోదా కల్పిస్తూ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఆర్టిసన్ గ్రేడ్-1 కింద 3, గ్రేడ్-2 కింద 315, గ్రేడ్-3 కింద 54, గ్రేడ్-4 కింద 32 మంది సిబ్బందిని క్రమబద్ధీకరించారు.

క్రమబద్ధీకరణ కోసం అలుపెరుగని పోరాటం

ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు క్రమబద్ధీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించక ముందు నుంచి వారు తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ పలుమార్లు సమ్మె చేశారు. రాష్ట్రం సాధించుకుని టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, సిబ్బందిని క్రమబద్ధీకరిస్తామంటూ కేసీఆర్ పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు వారిని క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వారి కల సాకారమైనట్లయింది.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. సోమవారం వికారాబాద్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో క్రమబద్ధీకరణ పొందిన ఉద్యోగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్‌పీడీ సీఎల్ ఎస్ఈ జానకీరాములు, డీఈ దుర్గారావు, నీలకంఠరావు, మధుసూధన్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఉత్తేజంతో పని చేయాలి: ఎస్ఈ జానకి రాములు

వికారాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి ఆర్డర్ కాపీలను అందజేయడం సంతోషకరంగా ఉందని, నూతన ఉత్తేజంతో అందరూ పనిచేయాలని ట్రాన్స్‌కో ఎస్ఈ జానకీరాములు అన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ కార్యాలయ ఆవరణలో జిల్లాలో విద్యుత్ శాఖలో ఆయా విభాగాల్లో పనిచేస్తున్న 411 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి పర్మినెంట్ చేస్తూ ఆర్డర్ కాపిని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన తరుణం రానే వచ్చిందన్నారు. ఈ మధ్యఆరు నెలల క్రితం వచ్చిన వారు సైతం ఈ రోజు రెగ్యులర్ కావడం అందరిని సంతోషాన్నిస్తుందన్నారు. విద్యుత్ సంస్థలో ఇప్పటి నుంచి అవుట్ సోర్సింగ్ అనే మాట ఉండదన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు సీఎం కేసీఆర్ మాట ఇచ్చి ఈ రోజు నిలబెట్టుకున్నారన్నారు. ఆర్డర్ కాపి తీసుకున్న ప్రతి ఒక్కరూ అధికారులు చెప్పిన తేదీ లోపు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు అందజేయాలన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. సంస్థకు నష్టమయ్యే పనులు ఎవరూ చేయకూడదని సూచించారు. కలెక్షన్ సమయంలో 100 శాతం వసూళ్లు చేసి సంస్థకు తోడ్పాడాలని సిబ్బందికి సూచించారు.

డీఈ దుర్గారావు మాట్లాడుతూ. అందరం ఒక కుటుంబంలా ఉండి పనిచేయాలన్నారు. మీ జీవితాలకు పాత జమానా పోయి కొత్త జమానా ప్రారంభమైందని, నూతన ఉత్తేశంతో ముందుకు వెళుతూ సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో తాండూరు డీఈ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ నీలకంఠరావు, 11/4 డివిజనల్ సెక్రటరీ మధుసూదన్, విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ జానకి రాములు

'తప్పొప్పులు సరిచేసేందుకు ఇంటింటి సర్వే'

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్): రెవెన్యూ రికార్డుల్లో తప్పొప్పులు సరిచేసేందుకు ఇంటింటికీ తిరిగి సర్వే చేయిస్తామని కలెక్టర్ దివ్య దేవరాజన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పొప్పులను సరిచేసేందుకు 1బీ, పహణిలతో రెవెన్యూ సిబ్బంది రైతుల ఇంటింటికీ వెళ్లనున్నారని చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో సభలు నిర్వహించినా కొందరు రైతులు హాజరు కాలేక అవకాశం కోల్పోతున్నారని, అందుకే ఇంటింటికీ తిరిగి రికార్డుల్లో అవసరమైన మార్పులు, చేర్పులు నమోదు చేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. వెబ్‌ల్యాండ్‌లో హక్కులు ఉన్న రైతుల వివరాలు నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తహసీల్దార్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆమె చెప్పారు. ఇదిలా ఉంటే, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బాగా పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న అటెండర్ నుంచి ఉన్నత స్థాయి అధికారి వరకు ఉత్తమ ఉద్యోగి పురస్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. ఆగస్టు 7న చేనేత దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆ రోజు అందరూ తప్పనిసరిగా చేనేత దుస్తులు ధరించాలని ఆమె సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పీడబ్ల్యు జాన్సన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలు తప్పనిసరిగా తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఆధార్‌తో తమ బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోని కూలీలకు జనవరి నుంచి కూలీ వేతనం చెల్లించబోరని ఆయన స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతాలు లేని కూలీలు వెంటనే బ్యాంకు ఖాతా ప్రారంభించాలన్నారు. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉన్నట్లయితే తమకు అనుకూలంగా ఉండే బ్యాంకు ఖాతాకు మాత్రమే ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక సభలను సద్వినియోగించుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దివ్యదేవరాజన్

కొత్త పంచాయతీలపై ప్రభుత్వానిదే నిర్ణయం

వికారాబాద్: కొత్తగా గ్రామ పంచాయతీలు చేసేందుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న సమయంలోనే 500 జనాభా ఉన్న తండాల వివరాలను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని కలెక్టర్ దివ్య దేవరాజన్ తెలిపారు. తండాలకు పంచాయతీల సొబగు అనే శీర్షికన ఈ నెల 29న ఆంధ్రజ్యోతి మినీలో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. వికారాబాద్ జిల్లాలో కొత్తగా ఎన్ని పంచాయతీలు ఏర్పడబోతున్నాయనే విషయమై స్పష్టమైన సమాచారం తమకు లేదని, ప్రభుత్వానిదే నిర్ణయమని ఆమె అన్నారు. 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలనే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందని ఆమె చెప్పారు.

క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలి

వికారాబాద్ అర్బన్: ప్రతి ప్రభుత్వ ఉద్యోగి క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాలని కలెక్టర్ దివ్య దేవరాజన్ అన్నారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో కలెక్టరేటులో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న అంజయ్య పదవీ విరమణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతి ఉద్యోగి ఒక కుటుంబ సభ్యులుగా భావించి ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. పదవీ విరమణ పొందిన అంజయ్యకు శేష జీవితం బాగుండాలని, కుటుంంతో సంతోషంగా గడపాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ సురేష్ పొద్దార్, డీఆర్వో సంధ్యారాణి మాట్లాడుతూ అంజయ్య అంకిత భావంతో పని చేశారని తెలిపారు. అంజయ్య పరిగి, శంకర్‌పల్లి, కుల్కచర్ల తహసీల్దార్ కార్యాలయాలతో పాటు సుధీర్ఘకాలం పౌర సరఫరాల శాఖలో పనిచేశారని గుర్తు చేశారు. వర్క్‌టు సర్వ్ కింద వికారాబాద్ జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. అంజయ్య దంపతులను శాలువలతో కలెక్టర్‌తో సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టరేటు పాలనాధికారి శ్రీనివాస్, తహసీల్దార్లు కిషన్, రవీందర్, బుచ్చప్ప, మారుతి, డిప్యూటీ తహసీల్దార్ దత్తు పాల్గొన్నారు.



అంజయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ దివ్య దేవరాజన్

టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు పోస్టర్‌ను సోమవారం మైసమ్మగూడలో ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ ఈశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, దేవేందర్, సుధాకర్‌రెడ్డి, రవీందర్, విద్యార్థి నేతలు మోనార్క్ పాల్గొన్నారు. - మేడ్చల్ రూరల్



అపరిశుభ్రంగా గ్రామాలు

● రోడ్లపై దర్శనమిస్తున్న చెత్త కుప్పలు, కోళ్ల వ్యర్థాలు ● దుర్గంధంతో వాహనదారులు, పాదచారుల ఇక్కట్లు
● పారిశుధ్యంపై అవగాహన కల్పించని అధికారులు ● ఇబ్బందుల్లో ప్రజలు ● పట్టించుకోని అధికారులు

శామీర్‌పేట రూరల్ : పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించటంలో అధికారులు విఫలమయ్యారు. శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో చెత్తను రోడ్లపైనే వేస్తూ అపరిశుభ్రంగా చేస్తున్నారు. చికెన్, మాంసం దుకాణాదారులు కోళ్లవ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడంతో అవి కుళ్లి దుర్వాసన వస్తుందని గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, క్లీన్ అండ్ గ్రీన్‌లాంటి కార్యక్రమాలు చేపట్టినా పంచాయతీ పాలకవర్గం, అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించలేదు. దీంతో ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తూ పరిసరాలను పాడుచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డులను గుర్తించి చెత్త వేయాలని ఒకపక్క ఆదేశాలు జారీచేస్తున్నప్పటికీ, మండల, గ్రామస్థాయి అధికారులు ఆదేశాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో గ్రామ పంచాయతీల్లో రిక్షాల ద్వారా సేకరించిన చెత్తను తెచ్చి రోడ్లకు ఇరువైపుల వేసి కాలుస్తున్నారు. దీంతో కాలుష్యం పెరిగి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తడి,పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని ప్రభుత్వం చెబుతున్నా ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి చెత్తబుట్టలను ఇవ్వాల్సి ఉన్నా ఇంతవరకు వాటిని పంపిణీ చేయలేదు. దీంతో చెత్త సేకరణ పెద్ద సమస్యగా మారింది. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో తిరిగి చెత్త సేకరించినా ఎక్కడ వేయాలో తెలియక రోడ్లపై వేస్తున్నారు. చెత్త డంపింగ్ యార్డులకు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించడం లేదు. ఒకవేళ డంపింగ్ యార్డులు గుర్తించిన గ్రామానికి దూరంగా ఉండడంతో చెత్తను తీసుకెళ్లే కార్మికులు, సిబ్బంది గ్రామ శివారులో వేస్తున్నారు. ఈ చెత్తకుప్పలు గాలికి లేచి పాదచారులు, వాహనాదారులపై పడుతుందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త సేకరణ ప్రక్రియపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చెత్తను డంపింగ్ యార్డుల్లో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఉద్దెమర్రిలో చెత్తను కాలుస్తున్న దృశ్యం



కొల్తూర్‌లో రోడ్డుకిరువైపుల చెత్త

చెత్త డంపింగ్ యార్డులను గుర్తించాలి
సంజీవ్‌యాదవ్ ఉద్దెమర్రి గ్రామస్థుడు



ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను వేయడానికి డంపింగ్ యార్డులను అధికారులు వెంటనే గుర్తించాలి. కోళ్ల, మాంసం వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తుంది. దుకాణదారులకు నోటీసులు ఇచ్చి వ్యర్థాలను వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇంటింటికి చెత్త బుట్టలను పంపిణీ చేయాలి. చెత్త వేసేవారికి జరిమానా విధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

శివుడికి జలాభిషేకం



భజనలు చేస్తున్న భక్తులు

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం కొల్తూర్ గ్రామంలో వర్షాలు కురవాలని ప్రజలు శివుడికి జలాభిషేకం చేశారు. సకాలంలో వర్షాలు కురవాలని ఓం నమః శివాయ అంటూ పెద్దఎత్తున భజనలు చేస్తూ శివుడికి బిందెలతో నీళ్ల పోశారు. అర్చనలు, అభిషేకాలలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, మల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి, శివప్ప, మల్లప్ప, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాయిక్రిష్ణరెడ్డి, నరేందర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి, ప్రశాంత్, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉపేందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో కరూర్ వైశ్యాబ్యాంకు ప్రారంభం



కరూర్ వైశ్యాబ్యాంకును ప్రారంభిస్తున్న బ్యాంకు ప్రతినిధులు

మేడ్చల్ : కరూర్ వైశ్యాబ్యాంకును సోమవారం మేడ్చల్ పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్.వెంకటేష్, నూతన శాఖ మేనేజర్ హర్ష మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా నూతనంగా ఏర్పడిన తర్వాత మొదటగా బ్యాంకును ప్రారంభిస్తున్నామన్నారు. ఖాతాదారులకు నాణ్యమైన సేవలందిస్తామని చెప్పారు. ఖాతాదారులు సులభంగా డిపాజిట్‌లు, విత్‌డ్రాలు చేసుకునేలా సేవలందిస్తామని తెలిపారు. ప్రజలు బ్యాంకుసేవలు వినియోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సీఆర్ఈడీఏఐ అధ్యక్షుడు రాంరెడ్డి, మెడిసిటీ ఆసుపత్రి డైరెక్టర్ హృషికేశ్, వి.రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈత మొక్కలను బాధ్యతగా పెంచాలి

ఎక్సైజ్ సీఐ జగన్‌మోహన్‌రెడ్డి

శామీర్‌పేట రూరల్ : ఈత మొక్కలను బాధ్యతగా పెంచాలని మేడ్చల్ ఎక్సైజ్ సీఐ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం శామీర్‌పేట మండలం అనంతారం గ్రామంలోని మొండికుంట శిఖంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 1200 మొక్కలను నాటామన్నారు. నాటిన మొక్కలకు కంచె, కర్ర, నీళ్ల ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ, సర్పంచ్ సునీతనవీన్, మాజీ సర్పంచ్ గోస్‌పాషా, వార్డు సభ్యుడు లక్ష్మీగురువయ్య, గౌడ సంఘం నాయకులు చంద్రమౌళిగౌడ్, వెంకటేష్‌గౌడ్, రాజుగౌడ్, మల్లగౌడ్, నాగరాజుగౌడ్, వీవోఏ అధ్యక్షురాలు ప్రవళిక, కార్యదర్శి సోనీ, బాలమణి బిల్ కలెక్టర్ దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



ఈత మొక్కను నాటుతున్న జగన్‌మోహన్‌రెడ్డి, సునీతనవీన్



విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు ఎ.చిదంబరం విద్యార్థులకు డ్రెస్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - మేడ్చల్ రూరల్

కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని వినతి

నిజాంపేట్: రాజీవ్ గృహకల్ప ప్రాంతంలోని 100వ బ్లాక్ సర్వే 191లో ఉన్న ప్రభుత్వ భూమిని కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రాజీవ్ గృహకల్ప వాసులు భిక్షపతి, సుకన్య, నర్మద, రాణి తదితరులు సోమవారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. ఆ స్థలాన్ని గతంలో రాజీవ్ గృహకల్ప అవసరాల కోసం వదిలినందున కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని వారికి ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.

కేశవరం కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కామిడి మధుసూదన్‌రెడ్డి



సమ్మక్క సారక్క నృత్యం చేస్తున్న కళాశాల విద్యార్థులు

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం కేశవరం గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి బాలాజీ జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెషర్స్ డేను యాజమాన్యం, విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా జరుపుకున్నారు. కళాశాల వ్యవస్థాపకులు కే.శే. వీరారెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో చేరిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కళాశాల అధ్యక్షుడు కామిడి మధుసూదన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కామిడి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చందా నాగభూషణం, కార్యదర్శి రాంరెడ్డి, సలహాదారుడు నర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ నందగిరి ఉపేందర్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథలకు శ్లోకా స్కూల్ యాజమాన్యం చేయూత

దుండిగల్ : గండిమైసమ్మ చౌరస్తాలోని శ్లోకా స్కూల్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో ఉన్న అన్నమయ్య చిన్న పిల్లల అనాథాశ్రమంలో పదివేల నగదు, వంట సామాగ్రి, ఒక రోజు భోజన వసతిని కల్పించారు. అనాథలకు పాఠశాల నుంచి ఎంతో కొంత సహాయం చేస్తున్నామనీ, ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వినోద్, ఉపాధ్యాయులు, అనాథ ఆశ్రమ నిర్వాహకులు, టీచర్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ యం.వి.రెడ్డి

నులిపురుగుల నివారణకు చర్యలు

● ఆల్బెండోజల్ మందు బిల్లల పంపిణీకి ఏర్పాట్లు
● 10వ తేదీ నుంచి ప్రారంభం
● 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ..
● సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎం.వి.రెడ్డి

కీసర రూరల్: నులిపురుగుల నివారణకు ఆల్బెండోజల్ మందు బిల్లల పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ మందుబిల్లల పంపిణీపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 10న 19 సంవత్సరాల వయసు పిల్లలందరికీ అల్బెండోజల్ మాత్రలను వేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు కళాశాలలు, అంగన్‌వాడీల్లో ఈ మాత్రలను వేసేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాత్రలను భజనం అనంతరం వేసుకోవాలని ఉంటుందని వెల్లడించారు. జిల్లాలో 8లక్షల 99వేల మందికి ఈ మాత్రలను అందజేయాలని తెలిపారు. నులిపురుగుల నిర్మూలనకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు.

మీజిల్స్, రూబెల్లా నివారణకు..

మీజిల్స్ రూబెల్లా(తట్టు) నివారణకు 15సంవత్సరాలలోపు పిల్లలందరికి టీకాలు వేయనున్నట్లు కలెక్టర్ యం.వి.రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో మీజిల్స్, రూబెల్లా టీకాల పంపిణీ కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 23 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలందరికీ ఈ టీకాలు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మీజిల్స్, రూబెల్లా టీకాలు తప్పనిసరిగా వేసుకునేలా తల్లిదండ్రులతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, డీఆర్వో సురేందర్‌రావు, డీఎంహెచ్‌వో దాస్యానాయక్, డీఐవో తుకారాం, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'హరితహారం'ను విప్లవంలా చేపట్టాలి..

● ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మేడ్చల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంను విప్లవంలా నిర్వహించాలని మల్కాజిగిరి ఎంపీ చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన మైసమ్మగూడ అపెరల్‌పార్కులో, సెంట్‌మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజీలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ భేరీ ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి పది మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలతోనే భవిష్యత్తు అని ప్రజలందరూ.. స్వచ్ఛందంగా హరితహారంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఇండస్ట్రీ మేడ్చల్ జోన్ ఇంఛార్జ్ మాధవి, ఎంపీపీ విజయలక్ష్మీ, సర్పంచ్ భేరీ ఈశ్వర్, ఎండీవో దేవసహాయం, తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, సెంట్‌మార్టిన్ కళాశాల డైరెక్టర్ టీ.వీ.రెడ్డి, ఎంపీటీసీ అమరం మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బి.భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యానారాయణ, టీఆర్ఎస్ నేతలు మల్లిఖార్జునస్వామి, శేఖర్‌గౌడ్, ఎం.నర్సింహ్మారెడ్డి, నారెడ్డి రవిందర్‌రెడ్డి, ఎం.మోహన్‌రెడ్డి, శైలేందర్, దుర్గం వెంకటేష్, పి.సుధాకర్‌రెడ్డి, మోనార్క్, గడిల కృష్ణారెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.



సేయింట్‌మార్టిన్ కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

'ప్రజావాణి' ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

అధికారులతో కలెక్టర్ ఎం.వి.రెడ్డి



ప్రజావాణికి హాజరైన జిల్లా అధికారులు

కీసర రూరల్: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ యం.వి.రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, డీర్వో సురేందర్‌రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి..

చనిపోయిన పందులకు నష్టపరిహారం చెల్లించాలని ఎరుకల సంఘం ఆధ్వర్యర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ నగర పంచాయతీ సిబ్బంది గ్రామంలోని విషప్రయోగం వలన దాదాపు 200 పందులు, 3 ఆవులు మరణించాయని తెలిపారు. మా దృష్టికి తేకుండా, నోటీసులు జారీ చేయకుండా అన్యాయంగా వాటిని చంపారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పంది మాంసం అమ్ముకుని జీవించే కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. అందుకు కారకులైన వారిని గుర్తించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ప్రత్యామ్నాయం చూపించాలి..

మల్కాజ్‌గిరి మండలం రామకృష్ణాపురంలో చాలా సంవత్సరాలుగా పందులను పెంచి, మాంసం అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న వారిపై, పంది కొవ్వుతో కల్తీ నూనెలను తయారు చేస్తున్నారని కేసులు పెట్టారని ఆరోపించారు. అందులో భాగంగా దుకాణాలు మూసివేయించడంతో పలు కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మాకు ప్రత్యామ్నాయం చూపించాలని కలెక్టర్‌ను కోరారు. ఎవరికీ ఇబ్బంది కలుగకుండా, పరిశుభ్రత పాటించి వ్యాపారం చేసుకుంటామని వారు కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి రాములు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి లోకిని రాజు, రాష్ట్ర పందుల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు రాంపల్లి నర్సింహ, మేడ్చల్ మండల అధ్యక్షుడు కురాకుల కృష్ణ, రాజు, నర్సింహ, కె.ప్రకాశ్, సి.ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల్లో సర్వే నెంబర్‌ను నమోదు చేయాలి..

కీసర మండలం తిమ్మాయిపల్లి సర్వే నెంబర్ 12/సీలో వ్యవసాయ భూమి ఉందని, కంప్యూటర్ పహాణీ, వెబ్‌ల్యాండ్ పహాణి వచ్చిన తరువాత సర్వే నెంబర్‌ను అందులో నమోదు చేయలేదని రైతు మల్లయ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉండడంతో పాటు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నానని, తన సర్వే నెంబర్‌ను రికార్డుల్లో నమోదు చేసి, వెబ్‌ల్యాండ్ ఇచ్చి న్యాయం చేయాలని కలెక్టర్‌కు విన్నవించాడు.

వంట.. తంటా

● పొగచూరుతున్న మధ్యాహ్న ఏజెన్సీల బతుకులు
● గ్యాస్ లేదు.. కలప కరువు
● అష్టకష్టాలు పడుతున్న నిర్వాహకులు



కలపతో వంట చేస్తున్న నిర్వాహకురాలు

కీసర: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది ఇలా ఉంటే మధ్యాహ్న భోజన్నాన్ని సిద్ధం చేసే నిర్వాకులకు, ఏజెన్సీలకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. విద్యార్థులకు భోజనం అందించాలనే తపనతో నిర్వాహకులు అప్పుసప్పు చేసి సమయానికి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారు. ప్రభుత్వం వెనుక ముందు నిర్వాహకులను బిల్లులు చెల్లిస్తునా.. పిల్లలకు భోజనం తయారు చేసే సమయంలో నిర్వహకులు పడే కష్టం అంతా ఇంతా కాదు. వంటలు వండేందుకు కలపను వాడుతూ.. పోగ వల్ల ప్రమాదమని తెలసినా, పిల్లలు ఆకలికి తల్లాడిల్లాకూడదని తప్పని పరిస్థితుల్లో వంట చేస్తున్నామని నిర్వహకులు వాపోతున్నారు. నిర్వాహకులు భోజనం తయారికీ కలప కోసం నానా కష్టాలు పడుతున్నారు. ఓ వైపు ప్రభుత్వం హరితహారం పథకంలో మొక్కలను నాటాలని విస్తృత ప్రచారం చేస్తున్నారు. పథకంలో భాగంగా పెరిగిన వృక్షాలను అనుమతి లేకుండా నిరికితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కావాల్సిన కలప లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మధ్యాహ్న ఏజెన్సీ నిర్వహకులు. కలప అందుబాటులో లేని పక్షంలో నిర్వహకులు చుట్టు పక్కల గ్రామాల్లో నుంచి తెచ్చుకుంటున్నారు. అసలే.. వర్షాకాలం తడిసిన కట్టేలు వంటకు సహకరించకపోవడంతో పోగ కమ్ముకుంటుంది. దీంతో కళ్లలోకి పోగ దూరి విపరీతమైన బాధ కలుగుతోందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బాధలను అధిగమించాలని కలపకు బదులు గ్యాస్ వాడాలంటే ఖర్చుకు వెనుకడుగేయాల్సి వస్తుందని నిర్వహకులు వాపోతున్నారు. కట్టేలకు, వంట సామాగ్రికి వచ్చిన డబ్బులే నెలనెలా సరిగ్గా రావడం లేదన్నారు. ఇంకా గ్యాస్‌తో వంట అంటేనే బెంబేలెత్తిపోతున్నారు. ధైర్యం చేసి గ్యాస్‌పై వంట చేద్దామని అనుకున్నా.. అన్నం సరిగ్గా ఉండకడంలేదని వాపోతున్నారు. అదేవిధంగా మెనూ ప్రకారం సమయానికి భోజనం అందిస్తున్నా.. విద్యార్థులకు ప్లేట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇదో పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. మరికొంత మంది విద్యార్థులు పాఠశాలలో భోజనం మానేసి తమ ఇళ్లకు వెళ్లి భోజనం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యాహ్న భోజనం పథకం నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వహకుల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

కలపకు ఇబ్బంది పడుతున్నాం..

పుణ్యవతి:



మధ్యాహ్న భోజనం వండేందుకు కలప కొరత తీవ్రంగా ఉంది. నానా ఇబ్బందులు పడుతున్నాం. కలప కోరత రావడంతో సఫరార కు డిమాండ్ వచ్చింది. దీంతో వారు అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అసలే చాలిచాలని బిల్లులు కలప దోరకక ప్లిలలకు భోజనం పెట్టలేక అవస్థలు పడుతున్నాం.

గ్యాస్ ఏర్పాటుకు కృషి చేయాలి

సుజాత:



కట్టేలపై వంట చేస్తుండటంతో ఆ ప్రాతం అంతా పోగ కమ్ముకుంటోంది. దీంతో పోగ కళ్లలోకి దూరి తీవ్ర ఇబ్బందిగా మారి ఆరోగ్యం చెడిపోతోంది. దయ చేసి మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం వెంటనే గ్యాస్ సరఫరా చేసి సమస్యలను పరిష్కారించాలి.

జిల్లాలో పెరిగిపోతున్న ట్రాఫిక్ ఇక్కట్లు..

మేడ్చల్ రూరల్: పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ ఇక్కట్లు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో మేడ్చల్ జాతీయ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమయాల్లో రోడ్డు దాటేందుకు కూడా ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. పట్టణం నగరానికి అతి సమీపంలో ఉండటం, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన వారు ఇక్కడ స్థిరపడుతున్నారు. దీనితో మేడ్చల్ పట్టణం కూడా గతంలో కంటే ఇప్పుడు ఎంతగానో పెరిగిపోయింది. సాయంత్ర వేళల్లో దాదాపు అరకిలోమీటరు మేర ట్రాఫిక్ నిలిచిపోతున్నది. మేడ్చల్ పట్టణంతో పాటు చెక్‌పోస్టు, డిపోముందు, పెద్ద ఎత్తున ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పెరుగుతున్న జనాభాకనుగుణంగా సౌకర్యాలు పెరుగకపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికితోడే జాతీయరహదారికిరువైపులా గల సర్వీసు రోడ్డు పూర్తిగా వినియోగంలో లేకపోవడంతో పట్టణంలో నిత్యం ద్విచక్రవాహనాలపై తిరిగే వారు జాతీయరహదారినే ఆశ్రయించాల్సి వస్తోంది. ఈ క్రమంలో వాహనదారులు రాంగ్‌రూట్‌లో కూడా వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు పక్కన ఉన్న వ్యాపారసముదాయాలతో కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, జాతీయ రహదారుల శాఖ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

'ప్రభుత్వాల వైఫల్యంతోనే రైతుల ఆత్మహత్యలు'

● రంగాపూర్‌నుంచి 'పట్నం' వరకు పాదయాత్ర



మాట్లాడుతున్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వాల వైఫల్యంతోనే రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు భరోసా ఇవ్వండలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయంటూ ఆయన ఆరోపించారు. రైతులు ఆత్మహత్యల నివారణకుగాను ఆగస్టు 2న మంచాల మండలం రంగాపూర్ నుండి ఇబ్రహీంపట్నం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పాదయాత్రకు సంబందించి సోమవారం ఇబ్రహీంపట్నంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. రంగాపూర్‌లో మోహనాచారి సరిత దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరినీ కలిచివేసిందని అందుకే అక్కడ నుంచి పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇప్పటికి 3700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునార్నరని ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నీయకపోవడంతోనే ఈ ఆత్మహత్యలు కొనసాగుతున్నాయంటూ ఆయన విమర్శలు చేశారు. మంత్రులు, అధికారులు ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదని అలాంటప్పుడు వీరికి భరోసా ఇచ్చేదెవరంటూ ఆయన ప్రశ్నించారు. కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు మార్కెట్లో విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నాయని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు నష్టాల్లో ఉన్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయరంగం ప్రాధాన్యత తెలుసుకోకుండా రైతుల పట్ల ఈ ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నాయని విమర్శలు చేశారు. రైతులకు భరోసా కల్పించడానికి ఒక హెల్ప్ లైన్ పెట్టాలని దీనికి రెండు వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలు సంఘాల నాయకులు మోహన్‌రాజ్, చెన్నూరు శ్రీనివాసులు, పెండ్యాల మధుసూదనాచారి, లలిత పాల్గొన్నారు.

ధైర్యం ఉంటే జూపల్లిని అడ్డుకొని చూడు..



విలేకరులతో మాట్లాడుతున్న జైపాల్ యాదవ్

ఆమనగల్లు : ధైర్యం ఉంటే మంత్రి జూపల్లి కృష్ణారావును కల్వకుర్తికి రాకుండా అడ్డుకొని చూడాలని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే చల్లా వంశీచద్‌రెడ్డికి సవాల్ విసిరారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, సాగునీటి కల్పన కోసం ప్రభుత్వం, మంత్రి జూపల్లి కృషిచేస్తుంటే ఎమ్మెల్యే వంశీ విమర్శలు చేయడమే కల్వకుర్తిలో మంత్రి జూపల్లిని అడుగు పెట్టనివ్వబోమని చౌకబారు ప్రకటనలు చేయడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. కల్వకుర్తి నీ జాగీర్ కాదని , ఎవరిని ఎవరు అడ్డుకుంటారో ప్రజలే నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండలం మక్తమాదారం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ప్రచారం కోసం షోపుటప్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకొంటున్న ఎమ్మెల్యే వంశీ స్థాయిని మించి విమర్శలు , ఆరోపణలు చేయడం వీడకపోతే అబాసు పాలు కాక తప్పదన్నారు. తన స్వగ్రామమైన చల్లంపల్లికి జైపాల్ యాదవ్ ఏమి చేయలేదని ఎమ్మెల్యే ఆరోపణలు చేయడం ఆయన రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా పనిచేసిన తాను చరిత్ర లోఎన్నడు లేనివిదంగా 2వేల కోట్లతో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించానని , తన గ్రామానికి కోట్లాది రూపాయల పనులు సాదించి ప్రజలకు ఇబ్బందులు తీర్చానన్నారు. తాను చల్లంపల్లికి ఏమి చేయలేదని పేర్కొంటున్న వంశీ బహిరంగ చర్చకు సిద్దమా అని జైపాల్ యాదవ్ సవాల్ విసిరారు. కల్వకుర్తి నియోజకవర్గానికి కెఎల్ఐ ద్వారా సెప్టెంబర్ చివరి నాటికి సాగునీరందిస్తామని చెప్పారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని 1.30 లక్షల ఏకరాలకు సాగునీరందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే విపక్షాలు అడ్డుకునేందుకు ఎత్తుగడలు సాగిస్తుందని జైపాల్‌యాదవ్ మండిపడ్డారు.

ఇప్పట్లో లేనట్టే..


గులాబీ నేతల్లో గుబులు
నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం మౌనం
ఈ సారికి జరిగే అవకాశాలు లేనట్లే
సూత్రప్రాయంగా వెల్లడించడంతో గుబులు
సిట్టింగ్‌లందరికీ టిక్కెట్ దక్కేనా?
ఆందోళనలో ఫిరాయింపుదారులు
ప్రతి నియోజకవర్గంలోనూ టిక్కెట్ కోసం పోటీ
పనితీరు ఆధారంగానే టిక్కెట్

నియోజకవర్గాల పునర్విభజనపై గంపెడాశలు పెట్టుకున్న గులాబీ నేతలకు ఇప్పుడు టెన్షన్ పట్టుకుంది. ఈ సారికి నియోజకవర్గాల పునర్విభజన లేనట్లేనని కేంద్రం నుంచి సంకేతాలు అందడంతో అధికార పార్టీ నేతల్లో అలజడి మొదలైంది.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) రాష్ట్రంలో అత్యధికంగా అధికార పార్టీలోకి ఫిరాయింపులు ఉమ్మడి జిల్లాలో జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందిన టీడీపీతో పాటు కాంగ్రెస్ నుంచి కూడా భారీగా టీఆర్ఎస్‌లోకి వలసలు జరిగాయి. జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఇందులో నాలుగు స్థానాల్లో మాత్రమే టీఆర్ఎస్ విజయం సాధించింది. మిగిలిన వాటిలో టీడీపీ మిత్రపక్షమైన బీజేపీ కలిపి 8 స్థానాలు, కాంగ్రెస్ రెండుస్థానాల్లో విజయం సాధించాయి. ఇందులో టీడీపీనే ఏడు స్థానాలు కైవసం చేసుకుంది. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉమ్మడి జిల్లాలో రాజకీయ పరిస్థితుల మారిపోయాయి. అధికార టీఆర్ఎస్‌లో భారీగా వలసలు వచ్చాయి. అధికార టీఆర్ఎస్ పార్టీ వేగంగా పావులు కదిపి ప్రతిపక్షాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఏడుగురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తన వైపు తిప్పుకుంది. ఇందులో టీడీపీ నుంచి ఏకంగా ఆరుగురు ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరిపోయారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరిలో ఒకరు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో నాలుగు స్థానాలు మాత్రమే గెలుచుకున్న టీఆర్ఎస్ ఇపుడు తన బలాన్ని అనూహ్యంగా 11 స్థానాలకు పెంచుకుంది. అలాగే టీడీపీ నుంచి మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన సీహెచ్ మల్లారెడ్డి కూడా తరువాత టీఆర్ఎస్‌లో చేరిపోయారు. వాస్తవానికి వీరంతా కూడా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ భరోసాతోనే టీఆర్ఎస్‌లో చేరారు. అయితే నియోజకవర్గంలో ఉన్న సీనియర్ టీఆర్ఎస్ నేతలు ఈ చేరికలపై అసంతృప్తికి లోనయ్యారు. గత ఎన్నికల్లో పార్టీ తరుపున భారీగా డబ్బు ఖర్చుపెట్టి పోటీ చేసి ఓటమికి గురైన నేతలతో పాటు సీనియర్ల నేతలంతా ఆందోళన చెందారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత శివార్లలో సీట్లు గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున అందరికీ అవకాశాలు ఉంటాయని ఎవరూ అసంతృప్తి చెందవద్దని సీనియర్లకు పార్టీ నాయకత్వం బుజ్జగించింది. అలాగే తమ పార్టీలో చేరిన ఫిరాయింపుదారులకు కూడా ఇదేరకమైన హామీ ఇచ్చింది. సిట్టింగ్‌లందరికీ టిక్కెట్లు ఇస్తామని చెప్పడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా సంతోషంగానే ఉన్నారు. అయితే కొన్నాళ్లుకు సీఎం కేసీఆర్ తమ ఎమ్మెల్యేల పనితీరుపై తరుచూ సర్వేలు నిర్వహించడంతో పాటు వాటిని బయటకు విడుదల చేసి సమీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు ఎమ్మెల్యేలు లోలోపల భయడుతూనే ఉన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో ఇబ్బందులే..

నియోజకవర్గాల పునర్విభజన జరగకుంటే వచ్చే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీకి కష్టాలే ఉంటాయి. గడిచిన రెండేళ్లుగా ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేసేందుకు ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించింది. కేవలం అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందనే భావనతోనే అవసరానికి మించి టీడీపీ, కాంగ్రెస్ నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. దీంతో ఇపుడు ప్రతి నియోజకవర్గంలో సీనియర్లు, కొత్తగా వచ్చిన నేతల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల వరకు చూద్దాం అనేధోరణితో కొందరు సీనియర్లు ఉన్నారు. తరుచూ ఈ అసంతృప్తి నేతలు ఏదో చోట సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ విషయం తెలిసి పార్టీ అధినాయకత్వం కొందరిని మందలించడంతో రహస్య సమావేశాలకు కొంత బ్రేక్‌పడింది. కానీ దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ కొత్తగా పార్టీలో చేరిన వారికి పాత నాయకులకు పొసగడం లేదు. ఎన్నికల్లో టిక్కెట్ దక్కని వారంతా రెబల్స్‌గా మారే ప్రమాదం ఉండడంతో పార్టీ నాయకత్వం కూడా కొంత ఆందోళనతో ఉంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఎక్కువ మందికి అవకాశాలు కల్పించవచ్చని తద్వారా అసంతృప్తి లేకుండా చేయవచ్చని అధికార పార్టీ భావించింది. అయితే ఇపుడు నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు లేవని సంకేతాలు



రావడంతో పార్టీ నేతల్లో టెన్షన్ పట్టుకుంది. వచ్చే ఎన్నికల్లో తమకు టిక్కెట్లు దక్కుతుందా.? లేదా అనే అనునాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు చేవెళ్ల అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ తరుపున ఎన్నికైన యాదయ్య టీఆర్ఎస్‌లో చేరారు. అయితే టీఆర్ఎస్ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అప్పటి నుంచి స్తబ్ధతగా ఉన్నారు. రత్నంను బుజ్జగించేందుకు పార్టీ నాయకత్వం వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టిక్కెట్ ఇస్తామని భరోసా ఇచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతాయని అపుడు అవకాశం కల్పిస్తామని చెప్పారు. కానీ ఆయన మాత్రం నారాజ్‌గానే ఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరగకుంటే ఇక్కడ ఎవరికి టిక్కెట్ దక్కుతుందనేది పార్టీలో చర్చ జరుగుతుంది. ఇక మహేశ్వరం నియోజకవర్గంలో టీడీపీ నుంచి గెలిచిన తీగల కృష్ణారెడ్డి టీఆర్ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే అక్కడ ఉన్న టీఆర్ఎస్ సీనియర్లు కొత్త మనోహర్‌రెడ్డి, పాండురంగారెడ్డి కూడా టిక్కెట్ ఆశిస్తున్నారు. అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో టీడీపీ నుంచి గెలుపొందిన మంచిరెడ్డి కిషన్

రెడ్డి తరువాత టీఆర్ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే ఇక్కడ కూడా సీనియర్లు చంద్రశేఖర్‌రెడ్డి మరికొందరు టిక్కెట్ ఆశిస్తున్నారు. రాజేంద్రనగర్ నుంచి టీడీపీ నుంచి ఎన్నికైన ప్రకాష్‌గౌడ్ కూడా టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక్కడ నుంచి వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి బరిలో దిగేందుకు శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, గతంలో ఇక్కడ నుంచి టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన స్వర్ణలతతో జాటు పార్టీ నేతలు జ్ఞానేశ్వర్ తదితరులు టిక్కెట్ ఆశిస్తున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి టీడీపీ నుంచి గెలుపొందిన అరికెపూడి గాంధీ టీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే ఈ స్థానం నుంచి కూడా కొందరు సీనియర్లు టిక్కెట్ ఆశిస్తున్నారు. ఇందులో గత ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీ చేసి ఓడిన శంకర్‌గౌడ్‌తో పాటు గ్రేటర్ ఎన్నికల్లో టీఆర్ఎస్‌లో చేరిన బండి రమేష్ తదితరులు ఇక్కడ టిక్కెట్ కోరుతున్నారు. ఇక కుత్బుల్లాపూర్ నుంచి టీడీపీ నుంచి ఎన్నికైన వివేక్ కూడా టీఆర్ఎస్‌లో చేరారు. ఇక్కడ కూడా సీనియర్లు కొందరు టిక్కెట్ ఆశిస్తున్నారు. వీరిలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో పాటు గతంలో ఇక్కడ నుంచి పోటీ చేసి ఓడిన హన్మంతరెడ్డి, కేఎం ప్రతాప్ కూడా ఉన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి టీడీపీ తరుపున గెలుపొందిన మాదవరం కృష్ణారావు అనంతరం టీఆర్ఎస్‌లో చేరారు. కానీ వచ్చే ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీఆర్ఎస్ తరుపున బరిలో దిగేందుకు పలువురు పోటీ పడుతున్నారు. గతంలో ఇక్కడ పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయిన గొట్టిముక్కల పద్మారావుతో పాటు నర్సింహాయాదవ్ మరి కొందరు పోటీకి సిద్దమవుతున్నారు. అంతేకాదు టీఆర్ఎస్ విజయం సాధించిన తాండూరు, వికారాబాద్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల్లో కూడా టిక్కెట్ల కోసం పోటీ నెలకొంది.

● పనితీరు ఆధారంగానే టిక్కెట్లు..

వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లు అందరికీ టిక్కెట్లు ఇచ్చే అవకాశాలు తక్కువేనని చెప్పాలి. పనితీరు ఆధారంగానే టిక్కెట్లు ఇచ్చే యోచనలో టీఆర్ఎస్ అధినాయకత్వం ఉంది. ఇందులో భాగంగానే సీఎం కేసీఆర్ తరుచూ ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు నేతల పనితీరు కొంత మెరుగపడింది. గడిచిన మూడు నెలలుగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఇపుడు నియోజకవర్గాల పునర్విభజన కూడా ఉండదని దాదాపు తేలడంతో వీరిలో ఎక్కువ మందికి, ముఖ్యంగా ఫిరాయింపుదారుల్లో భయంపట్టుకుంది. తమ పనితీరు మెరుగుపరుచుకునేందుకు కష్టపడుతున్నారు.

అట్టహాసంగా అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం

నందిగామ: నందిగామ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల సింబాయిసిస్ విశ్వవిద్యాలయంలో సోమవారం అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికన్ కాన్సిలేట్ ఆఫ్ హైదరాబాద్ చీఫ్ డొనాల్డ్ ఎఫ్ ములిగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింబాయిసిస్ యూనివర్సిటీలో విద్య బాగుందని, విద్యార్థులు ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు రవికుమార్ జైన్, అలీబేగ్, రవీంద్రమోదీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అమెరికన్ కాన్సిలేట్ ఆఫ్ హైదరాబాద్ చీఫ్ డొనాల్డ్ ఎఫ్ ములిగన్



కాంగ్రెస్ పార్టీ ఘట్‌కేసర్ మండల నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఆందోళన కార్యక్రమానికి తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శామీర్‌పేట్ తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు అక్కడా మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, టీపీసీసీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క, కొదండరెడ్డిలతో కలిసి అక్కడి వెళ్లారు. కార్యక్రమంలో ఎం. ఎ కయ్యూం, నరేందర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

-ఘట్‌కేసర్

'మేధావులకు నిలయం భారతదేశం'

ఘట్‌కేసర్ రూరల్: మేధావులకు నిలయం భారతదేశమని నవదీప్ సింగ్ ఐపీఎస్ అన్నారు. మండలంలోని యంనంపేట్‌లో గల శ్రీనిధి ఇంజనీరింగు కళాశాలలో సోమవారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కలలు కని వాటిని సాధించుకోవడానికి కష్టపడి చదువాలని సూచించారు. విద్యార్థులు తమ బలాలను, బలహీనతలను గుర్తించి వాటికనుగుణంగా చదువాలన్నారు. సాంకేతిక రంగంలో నైపుణ్యం పెంపొందించుకున్నపుడే జీవితంలో విజయాలు సాధిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని, వారితో కొంత సమయాన్ని గడపాలని సూచించారు. విద్యార్థులు చెడు సహవాసం చేయోద్దని సూచించారు. అనంతరం ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ సయ్యద్ ఖురేషీ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటై తమ అముల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సలహాదారుడు జవహర్ మహి, ఎసీపీ గోనే సందీప్, మేడ్చల్ జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరిన్‌డెంట్ ప్రదీప్‌రావు, కళాశాల ఎక్సూటివ్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, ప్రిన్సిపల్ సుమంత్, హెవోడీ కోమురయ్య, సోలార్ ఎనర్జీ నిపుణులు సత్యమూర్తి, సీఐ ప్రకాష్ యాదవ్, ఎక్సైజ్ సీఐ మల్లయ్య పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న నవదీప్‌సింగ్ ఐపీఎస్

18 సంవత్సరాలు నిండిన
యువతీ యువకులు ఓటుహక్కు పొందాలి



ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో

ఘట్‌కేసర్: 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరు ఓటు హక్కు పొందాలని కీసర ఆర్డీవో హన్మంత్‌రెడ్డి కోరారు. సోమవారం ఘట్‌కేసర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య, గురుకుల్ కళాశాలలో ఓటు హక్కుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధమన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండటం బాధ్యతగా భావించాలని సూచించారు. నేటి కంప్యూర్‌యుగంలో ఓటు హక్కుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని గుర్తుచేశారు. ఓటు హక్కును కలిగి ఉంటే మంచి పరిపాలన అందించే నాయకులను ఎన్నుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాల పంపిణీని
విజయవంతం చేయాలి: వైద్యాధికారి

కీసర: మీజెల్స్ రూబెల్లా(తట్టు) టీకాల పంపిణీని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి గీతా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీకాల పంపిణీకి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది సహకరించాలన్నారు. టీకాలు వేసే సమయంలో చిన్నారులు భయాంభ్రాతులకు గురి ఆయ్యే అదే విధంగా అంతర్జాతీయ నులి పురుగు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ముఖం చాటేసిన వరుణుడు

ఎండుతున్న దుక్కులు



కొండాపూర్‌లో నీరు లేక ఎండిపోయిన దుక్కి



నీరులేక వెలవెలబోతున్న చందుపట్లగూడలోని పుల్చేరుకుంట

- వర్షాలు లేక అన్నదాతల ఆందోళన
- చెరువు, కుంటల్లో కనిపించని నీరు

ఘట్‌కేసర్ రూరల్: వర్షాకాలం ప్రారంభమై రెండు మాసాలు కావోస్తున్నా సరైన వర్షాలు కురువకపోవడంతో అన్నదాతలు అల్లాడుతున్నారు. చెరువులు, కుంటలలో నీరు లేక ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. వర్షాకాలం ప్రారంభంలో వానలు కురవడంతో నారు పోసుకోని దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులకు నిరాశే మిగిలింది. మండల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాలైన ఏదులాబాద్, కొర్రెముల, వెంకటాపూర్, ప్రతాప్‌సింగారం, మక్తా, కచవానిసింగారం, పోతరాజిగూడెం, ముత్వేల్లిగూడ, సాదత్‌అలీగూడ తదితర గ్రామాలలో వర్షాలు లేకున్నా నారాయణరావు చానెల్ కాలువతో సాగు నీరు అందుతుంది. కానీ మండలంలోని కొండాపూర్, అవుశాపూర్, అంకుశాపూర్, యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, ఘట్‌కేసర్, ఎన్ ఎఫ్‌సి నగర్ తదితర గ్రామాలలో రైతులు పూర్తిగా వర్షంపై ఆధారపడి పంటలు వేసుకుంటారు. వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు, పాడిరైతులు, గొర్రెలపెంపకందారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చెరువులు, కుంటలలో నీరు లేక ఎడారులను తలపిసున్నాయి. ఇప్పటి వరకు భారీ వర్షాలు లేక చిరుజల్లులు కురుస్తున్నాయే తప్ప ఆశాజనకమైన వర్షాలు కురవడం లేదని రైతులు వాపోతున్నారు. వర్షాలు సరిగ్గ కురువకపోవడంతో నీరు అందక పోలాలు తడవడం లేదని దీంతో దుక్కులు దున్నడం లేదని రైతులు వాపోతున్నారు. వరి నారు పెరిగి ముదురుతోందని, ఇక ముందు వర్షాలు కురిసినా నారు ముదిరి నాటు వేయక, తిరిగి నారుమడులకు సమయం లేక రెండు విధాలుగా నష్టపోవాల్సి వస్తుందని అన్నదాలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సరైనా వర్షాలు కురువకపోతే వ్యవసాయం ఏలా చేయాలో అర్థంకాని అయోమయ పరిస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. నాటు వేయడం అలస్యమయితే చలికి వరిపైరు పెరుగదని, పైరు రోగాల భారిన పడుతుందని రైతులు అవేధన వ్యక్తం చేస్తున్నారు.

నారు ముదిరిపోతుంది



ముందు కురిసిన వర్షాలను దృష్టిలో ఉంచుకోని నాలుగు ఎకరాలలో వరినాటే వేయాలని నిశ్చయించున్నాను. దాని కోసం వరి నారు వేశాను. ఇప్పుడు వర్షాలు కురువకపోవడంతో బోరుతో ఏకరం వరకే తడిసింది అంతలోనే నాటు వేశాను. మిగిలిన వరినారు అలాగే ఉంది. ఏమి చేయాలో అర్థం కావడం లేదు.

-బొబ్బిలి నర్సింహారెడ్డి, రైతు కొండాపూర్


బోర్లలో నీరు తగ్గిపోయింది



బోర్లలలో నీరు తగ్గిపోవడంతో వ్యవసాయం చేయడం కష్టంగా మారింది. కొన్ని బోర్లు ఇప్పటికే ఆగిఆగి పోస్తుండటంతో చేనుకు నీరు సక్రమంగా అందడం లేదు. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమైన అరకోర వర్షాలే కురిశాయి. దుక్కులు తడిసినంత వరకే వరి నాటు వేసుకుంటున్నాము. ఇంకా కొద్ది కొద్దిగా దుక్కులు తడుపుతున్నాము.

-కొంతం లక్ష్మారెడ్డి, రైతు కొండాపూర్

సీఆర్ఎఫ్ పెండింగ్ నిధులను
విడుదల చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



నిధులు మంజూరు చేయాలని వినతి పత్రమిస్తున్న బాధితులు

ఘట్‌కేసర్: ప్రభుత్వం నుంచి రావాల్సిన సీఆర్ఎఫ్ పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ జిల్లా ట్యాంకర్ల అసోషియేషన్ సభ్యులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2015-2016 సంవత్సరానికి గాను ఎండకాలంలో కరువు దృష్ట్యా ఏర్పడిన తీవ్రమైన తాగు నీటి సమస్య పరిష్కారానికి అప్పట్లో ప్రభుత్వం సీఆర్ఎఫ్-2016 ఉత్తర్వుల ప్రకారం గ్రామపంచాయతీల తీర్మాణం మేరకే గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫర చేశామని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ట్యాంకర్ల యజమానులకు రూ.6కోట్ల 96 లక్షల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. దీంతో పాటు ట్రాక్టర్ల ఫైనాన్స్‌లు చెల్లిచకపోవడంతో పాటు డ్రైవర్ల వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని వివరించారు. ఇప్పటికే జిల్లాలో పలు ట్రాక్టర్లను ఫైనాన్సర్లు స్వాధీనం చేసుకున్నారని ప్రభుత్వం మాత్రం తమకు రావాల్సిన బకాయిలు చెల్లించడం లేదని వాపోయారు. రోజు రోజుకు అప్పుల ఊబిలో కురుకు పోతున్నాయాన్నారు. వారికి రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆంజనేయులు, సుమన్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం, సంజీవ, రంగారెడ్డి, వెంకటేష్, నర్సింహా పాల్గొన్నారు.

'మహిళా మోర్చాను పటిష్టపరచాలి'

ఘట్‌కేసర్: జిల్లాలో మహిళ మోర్చాను పటిష్టపరుచడానికి ఆ పార్టీ మండలాల అధ్యక్షులు కృషి చేయాలని మహిళ మోర్చా జిల్లా కార్యదర్శి రాజ్యలక్ష్మీ కోరారు. సోమవారం ఘట్‌కేసర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మహిళలకు అవకాశాలు కల్పించి పార్టీలో మహిళ సంఖ్యను మరింత పెంచాలని కోరారు. గ్రామాలలో మహిళ కమిటీలు పూర్తి చేసి అనంతరం మండల కమిటీలను పూర్తి చేయాలన్నారు. మహిళలు ఎన్నికలలో పోటీ చేసే విధంగా పార్టీ నాయకత్వం చర్యలు చేపట్టాలనికోరారు. కార్యక్రమంలో నాయకురాలు సూజత, ధనలక్ష్మీ, అయా మండలాల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, కల్యాణ్‌నాయక్, ఎంపీటీసీ కరుణాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

మరింత నాణ్యతగా

మధ్యాహ్న భోజనం



భోజనం తింటున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నీళ్లచారు, ఉడకని అన్నం, కట్టెల పొయ్యి మీద భోజనం తయారీ లాంటివి ఉండకుండా విద్యాశాఖ కసరత్తులు ప్రారంభించింది. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పటిష్ఠంగా అమలుచేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పట్టిక ప్రకారం నాణ్యమైన భోజనం అందించేందుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. మధ్యాహ్న భోజనంలో అక్రమాలకు ముకుతాడు వేసేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది.

- మార్గదర్శకాలను జారీచేసిన ప్రభుత్వం
- విద్యార్థులు, పోషకులతో కమిటీలు
- వంట చేసేందుకు రాయితీ సిలిండర్లు



మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు

కొడంగల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో పలు అవాంతరాలు ఎదురవుతున్నాయి. మధ్యాహ్న భోజనంలో పారదర్శకతను పెంపొందిస్తూ విద్యార్థులను పాఠశాలల వైపు ఆకర్షితులు చేసేందుకు నూతన కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. జిల్లాలోని 18 మండలాల పరిధిలో 1056 పాఠశాలల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో 80వేలకు పైగా విద్యార్థులు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా కోసం కమిటీలను ఏర్పాటుచేయాలని విద్యాశాఖ రూపొందించింది. ఈ కమిటీలో విద్యార్థులు, వారి తల్లింద్రులు ఉండాలని నిర్ణయించింది. కమిటీలు మధ్యాహ్న భోజనం వడ్డించే ఏజెన్సీలు పట్టిక మేరకు వడ్డిస్తున్నారో లేదో పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. భోజనానికి ఉపయోగిస్తున్న బియ్యం, ఇతర వంట సామాగ్రి తూకం వేసి రిజిష్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. వంట పూర్తయిన తర్వాత వంటకాలను రుచి చూసి తమ అభిప్రాయాలను రిజిష్టర్‌లో నమోదు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన పట్టిక ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటుచేసేలా ఏజెన్సీ నిర్వాహకులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

రాయితీ డబ్బు ప్రధానోపాధ్యాయుడి ఖాతాలోకి..

పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన విధుల నుంచి తమను తప్పించాలని ప్రధానోపాధ్యాయులు పలుమార్లు విద్యాశాఖకు విన్నవించినా వారికే పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. ఇక నుంచి భోజనం తయారీకి వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ల రాయితీని సైతం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడి పేరిట ఉన్న ఖాతాలోకి సొమ్మును జమ చేసేలా చర్యలు చేపట్టనున్నారు.

ఇకపై ఇలా చేయాలి..

ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వివరాలు పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్డుపై రాయాలి. ప్రభుత్వం నిర్ణయించిన పట్టిక మేరకు భోజనాన్ని అందించాలి. వారానికి మూడు రోజులు కోడిగుడ్డు ఇచ్చే విధంగా ఏజెన్సీ నిర్వాహకులతో ప్రధానోపాధ్యాయులు లిఖిత పూర్వకంగా ఒప్పందం చేసుకోవాలి. ముందుగా భోజనాన్ని పాఠశాల సిబ్బంది రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అందించాలి. భోజనం తయారీలో నాణ్యతగా ఉండేలా కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలి. విద్యార్థులు తాగే నీరు కలుషితం కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థుల ఆధార్ నెంబర్‌ను నమోదు చేసుకుంటూ భోజన పథకం అమలులో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల సమక్షంలో బియ్యాన్ని తూకం వేసి రిజిష్టర్‌లో నమోదు చేయాలి. దీన్ని అధికారులు తనిఖీ చేసినప్పుడు బియ్యం తూకంలో తేడా వస్తే ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. భోజనానికి ముందు, తర్వాత విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేలా ఉపాధ్యాయులు చూడాలి. పరిశుభ్రమైన ప్రదేశాల్లో భోజనం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన పదార్థాలను ఉపయోగించేలా ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు చూడాలి. ప్రతి నెల 8వ తేదీలోపు నిర్వాహకుల బిల్లుల చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.



పకడ్బందీగా అమలు చేస్తాం

ప్రభుత్వం నూతనంగా జారీచేసిన మార్గదర్శకాల మేర పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పథకం అమలును నిత్యం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషిచేస్తాం. ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలను అందిస్తూ మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తాం. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన ఏజెన్సీలపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదు.

-వెంకట్రామ్‌రెడ్డి, ఎంఈవో, కొడంగల్



ర్యాలీ నిర్వహిస్తున్న క్రీడాకారులు, శిక్షకులు



మొక్కలు నాటుతున్న జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లని జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి ఇ.వెంకటేశ్వర్‌రావు అన్నారు. హరితహారంలో భాగంగా సోమవారం సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఆయనతోపాటు సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ఏర్పడే లాభాలను విద్యార్థులకు ఆయన వివరించారు. చెట్లను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోచర్లు, ట్రీనర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు, జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి





మొక్కలతో విద్యార్థుల ప్రదర్శన

సమాచార హక్కు చట్టం..

సామాన్యుడి ఆయుధం



చేవెళ్ల రూరల్ : పాలనలో పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం కోసం కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని 2005లో అమలులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ పథకాల అమలు, పనుల పురోగతి వంటివి సామాన్యులు సైతం తెలుసుకోవాలనేదే ఈ చట్టం ముఖ్యం ఉద్దేశం. సమాచారం కావాల్సినవారు ఆయా శాఖలకు దరఖాస్తు చేసుకుని సమాచారాన్ని పొందవచ్చు.

- ప్రభుత్వ శాఖల వివరాలు, అమలవుతున్న పథకాలు, అధికారుల విధుల గురించి సమాచారం అడగవచ్చును.
- పథకాలకు సంబంధించిన అధికారులు రూపొందించిన ప్రణాళికలు, ప్రతిపాదన, ఇప్పటివరకు చేసిన చెల్లింపులు.
- సబ్సిడీ పథకాలు తెలుసుకోవడం, నిధుల వివరాలు, లబ్దిదారుల వివరాలు.
- ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలకు అందిస్తున్న రాయితీలు, పర్మిట్లు, అనుమతల వివరాలు.
- ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు, ప్రతాలు, చెల్లించిన పన్నులు, సేకరించిన నిధులు, వాటి ఖర్చులు.
- ప్రభుత్వం నుంచి జారీ అయ్యే మెమోలు, జీవోలు, తయారుచేసిన నివేదికలు, లాంగ్‌బుక్ నిబంధనలకు లోబడి ఏ ఇతర సమాచారం అయినా అడగవచ్చు.

దరఖాస్తు చేసుకునే విధానం..

- అక్షరాస్యులు. నిరక్షరాస్యులు, పట్టణాలు, పల్లెలు, పేద ధనిక, లింగ, వయోబేధం, లేకుండా ఎవరైనా ఈ చట్టం కింద వివరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- దరఖాస్తుదారుడు తాను కోరుకున్న సమాచారానికి కారణాలు చెప్పాల్సిన పని లేదు.
- సమాచారం సేకరించిన తర్వాత సదరు వ్యక్తికి అందజేసేందుకు వీలుగా చిరునామా ఫోన్ నెంబర్ ఇస్తే సరిపోతుంది.
- జిల్లా నుంచి గ్రామ పంచాయతీ వరకు కార్యాలయంలో సంబంధిత పీఆర్వోలు ఉంటారు. ఆ శాఖ మరో ఆప్పీల్ అధికారి ఉంటారు.
- జిల్లా స్థాయిలో నోడల్ అధికారి ఉంటారు.
- దరఖాస్తుదారుడు పీవో పేరుతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
- కోరిన సమాచారం 30 రోజుల్లోగా ఇవ్వాలి. లేని పక్షంలో దరఖాస్తుదారుడు నోడల్ అధికారికి ఇవ్వచ్చు. అయినా సమాధానం రాకపోతే 90 రోజుల్లో నేరుగా రాష్ట్ర సమాచార శాఖకు ఫిర్యాదు చేయవచ్చు. కేసు నమోదైన తర్వాత రాష్ట్ర సమచార కమిషనర్‌కు ఆ అధికారిపై చర్య తీసుకుంటారు.
- గడువులోగా సమాచారం ఇవ్వకపోతే దరఖాస్తుదారుడికి రోజుకు రూ.200 నుంచి రూ.25వేల వరకు పరిహారం చెల్లించే అవకాశం ఉంది.


ఇవ్వకూడని సమాచారం..

- దేశభద్రతకు, వైజ్ఞానిక ఆర్థిక ప్రయోజనాలు, విదేశాలతో సంబంధాల లాంటివి సమాచారం ఇవ్వరు.
- న్యాయస్థానాల్లో విచారణకు రానున్న, విచారణలో ఉన్న విషయాలకు సంబంధించిన సమాచారం ఇవ్వరు.
- దర్యాప్తు ప్రక్రియ నేరస్తులను పట్టుకునేందుకు, విచారణ చేసేందుకు ఆవరోధాలు కల్పించే సమాచారం అందించబడదు.
- పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల హక్కుల గురించి సమాచారం ఇవ్వరు.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

ముగిసిన..
ఆపరేషన్ 'ముస్కాన్' 3

- 87 మంది పిల్లలకు విముక్తి
- యజమానులపై కేసుల నమోదు..
- విముక్తుల్లో.. 85 బాలకార్మికులు
- వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలే అధికం..
- బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ప్రధాన చౌరస్తాలో పిల్లల బిక్షాటన



జిల్లాలో నెలరోజులుగా నిర్వహించిన ఆపరేషన్ 'ముస్కాన్' సోమవారంతో ముగిసింది. ఊరు, వాడ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా 9 బృందాలు జిల్లాలో ముమ్మరంగా పర్యటించాయి. మొత్తం 87మంది పిల్లలకు పని నుంచి విముక్తి



సంవత్సరం	జనవరిలో..	విముక్తి	జూలైలో..	విముక్తి
2015	స్మైల్ 1	104	ముస్కాన్ 1	120
2016	స్మైల్ 2	76	ముస్కాన్ 2	155
2017	స్మైల్ 3	66	ముస్కాన్ 3	87

కల్పించి యజమానులపై కేసులు నమోదు చేశారు. ఆపరేషన్ ముస్కాన్‌లో పట్టుబడ్డ పిల్లలో 85మంది బాలకార్మికులు ఉండగా ఇద్దరు మాత్రం బిక్షాటన చేసుకునే పిల్లలున్నారు. మధ్యప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నారు. శంషాబాద్, షాద్‌నగర్, ఎల్బీనగర్, మియాపూర్, హయత్‌నగర్ ప్రాంతాల్లో పనిచేస్తూ.. బృందం సభ్యులకు చిక్కారు. బిస్కెట్ కంపెనీ, మెకానిక్ సెంటర్లు, టింబర్‌డిపో, కార్‌పెంటర్, కిరాణ, దాబా, హోటళ్లు తదితర దుకాణాల్లో వెట్టి చాకిరి చేస్తున్న పిల్లలను గుర్తించి పట్టుకున్నారు. పేదరికంలో తమ పిల్లలను తల్లిదండ్రులు కడుపునిండా తిండి పెట్టలేమని భావించే కొంత మంది తల్లిదండ్రులు పనిలో పెట్టారు. మరి కొంతమంది సంపాదన కోసం పిల్లలను బాలకార్మికులుగా తయారు చేశారు. పేదరికంలో మగ్గిపోతున్న చిన్నారుల నిస్సాహయతను తమ సొమ్ము చేసుకునే వారిపై ఉక్కుపాదం మోపారు. మహిళా శిశుసంక్షేమ శాఖ నుంచి డీడబ్ల్యూవో, డీసీపీయు, సీడబ్ల్యు, చైల్డ్‌లైన్ నుంచి 1098 సభ్యులు, పోలీసు సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో హోటళ్లు, దాబాలు, కిరాణ దుకాణాలు, వెల్డింగ్ షాపులు, మెకానిక్ షాపుల్లో మెరుపు దాడులు నిర్వహించి చిన్నారులకు వెట్టి నుంచి విముక్తి కల్పించారు. బస్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ప్రధాన చౌరాస్తాలో బిక్షాటన చేస్తున్న పిల్లలు, తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారిని అనాథాశ్రమంలో చేర్పించారు. చెత్త కాగితాలు ఏరుతున్న చిన్నారులను గుర్తించి వారి తల్దింండ్రులకు కౌన్సిలింగ్ చేశారు. పిల్లలను బడికి పంపిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

పిల్లలతో పనులు చేయించరాదు
మల్లారెడ్డి, శిశుసంక్షేమాధికారి



చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవటం నేరం. 14 ఏళ్ల లోపు పిల్లలంతా బడిలోనే ఉండాలి. ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్‌తో దాడులు నిర్వహించి బాలలకు విముక్తి కల్పిస్తున్నాం. ఈ నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 87 మంది పిల్లలకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాం.

'స్వీట్‌కార్న్'తో అధిక లాభాలు

- సాగుపై ఆసక్తి చూపుతున్న అన్నదాతలు



స్వీట్‌కార్న్ పంట



అనంతగిరి: కూరగాయలు, పూలు పండించి పంట చేతికి రాక, పంట చేతికి వచ్చినా ధర లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయంగా స్వీట్‌కార్న్ పండించి లాభాలు గడిస్తున్నారు. ఈ స్వీట్ కార్న్ పండించేందుకు ఎకరాకు రూ.15వేలు ఖర్చు అవుతుండగా మూడు నెలల్లో పంట చేతికి అందుతుంది. మిగతా పంటల మాదిరిగా స్వీట్‌కార్న్ ధర తక్కువగా వచ్చేమాటే ఉండదని రైతులు చెప్తున్నారు. పంట చేతికి వచ్చాక బుట్టలు తీయగా మిగిలే చొప్ప పశువులకు సైతం మేతగా ఉపయోగ పడుతుంది. ఈ మేతను స్వంతంగా పశువులకు వాడుకోవడం జరుగుతుంది. ఈ మేతకు మార్కెట్‌ల్ మంచి డిమాండ్ ఉంది. ఈ మేతను డేరి ఫామ్‌లలో గేదెలకు,అవులకు విరివిగా ఉపయోగిస్తుంటారు. ఈ మేతను కోసి పొలం గట్టుపై ఉంచినా సంవత్సరం వరకు పాడవకుండా ఉంటుంది. వర్షాకాలంలో స్వీట్ కార్న్ తినేందుకు ఎక్కువగా ఇష్టపడుతుండటంతో ఈ సమయంలో ధర ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుం కిలో రూ.12 నుంచి రూ.20 వరకు మార్కెట్‌లో పలుకుతుంది. ఎకరాకు సుమారు రూ.45 వేలక వరకు స్వీట్ కార్న్ ద్వారా లాభాలు వస్తాయని రైతులు చెప్తున్నారు. మూడు నెలల పంట కావడంతో మళ్లీ మరో పంట వేసుకోవచ్చని రైతులు చెప్తున్నారు.

రెండు ఎకరాలు సాగు చేశాను..
బుజంగ్‌రెడ్డి, పులుమద్ది



రెండు ఎకరాల్లో ఈ స్వీట్ కార్న్ సాగు చేస్తున్నాను. రెండు ఎకరాలకు కలుపుకుని రూ.30వేల పెట్టుబడి పెట్టాను. ఇప్పుడు ధర భాగానే ఉంది. పెట్టుబడులు పోనూ రైతులకు రూ.70వేలకు పైగానే లాభం వచ్చే అవకాశం ఉంది. ఈ సమయంలో తనకు ఇతర పంటలకు పెట్టుబడి పెట్టేందుకు మంచి ఆసరా దొరికింది.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

- పెద్దమంగళారంలో వైభవంగా నూతన ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజా కార్యక్రమం
- సంగమేశ్వరాలయంలో శ్రావణ మాస ఉత్సవాలు, పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



మూలవిరాట్‌లకు అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

మొయినాబాద్: 'రామలక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్‌కి' అనే నినాదాలతో మండల పరిధిలోని పెద్దమంగళారం హనుమాన్ దేవాలయ ప్రాంగణం మారుమోగింది. గ్రామంలో నిర్వహిస్తున్న అభయ ఆంజనేయస్వామి సహిత నవగ్రహ, గణపతి, నూతన ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దాన్యధివాసము, తదితర పూజలు నిర్వహించారు. గ్రామంలోని వందలాది మంది భక్తులు పాలతో అభిషేకాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ సరసరాల్లో సందడి నెలకొంది. పక్క గ్రామాలకు చెందిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శివనామ స్మరణతో..
సంఘమేశ్వర స్వామి ఆలయం

మండల పరిధిలోని కనకమామిడి సంగమేశ్వరస్వామి దేవాలయం శివ నామస్మరణతో మారుమోగింది. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఆలయంలో బ్రమరాంభ దేవికి. సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వెయ్యినొక్క కలిశాలతో స్వామికి అభిషేకం చేశారు. ఆలయ సమీపంలోని కోనేరు నుంచి కలిశాలతో నీళ్లు తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. అంతకు ముందు ఆలయం ముందున్న మండపంలో కలిశపూజ నిర్వహించారు. వందలాది మంది భక్తుల చేతుల మాదుగా ఈ కార్యక్రమం జరిగింది. కనకమామిడితో పాటు కేతిరెడ్డిపల్లి, సజ్జన్‌పల్ల, చాకలిగూడ, కంచమోనిగూడ, సురంగల్ తదితర గ్రామాలతో పాటు హైదరాబాద్‌నుంచి భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



పెద్దమంగాళారంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు



సంఘమేశ్వరాలయంలో కలశ పూజ

మొయినాబాద్‌లో

మొయినాబాద్ మండలంలో కేంద్రంలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అర్చన. మంగళహారతి పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని హనుమాన్ దేవాలయంలోసైతం పూజలు చేశారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పూజకు సిద్ధంగా ఉంచిన కలశాలు

At present member nations of NATO?



A. Ravi Prakash Reddy
Senior Faculty

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia

2. **105th Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these

11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**

1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
